


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 26 ఆగష్టు 2025 పేజీలు 8


# రూపాయి ఖర్చు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు

**- 175 కోట్లతో 3500 ఇండ్లు మంజూరు**
**- 5 గ్రామాల్లో 78 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**



**మక్తల్ మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరూ రూపాయి ఖర్చు పెట్టనవసరం లేకుండా, సింగిల్ ఛాయ్ సైతం తాపించాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా 5 లక్షల రూపాయలు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్లకుకేటాయిస్తోందని, లబ్ధిదారులు త్వరగా ఇండ్లు కట్టుకొని, నాలుగు విడతల్లో 5 లక్షల రూపాయలు తీసుకోవాలని రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా యువజన మరియు మత్స్య శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు.మఖ్తల్ మండల పరిధిలోని జక్లేర్ గ్రామంలో 19 మంది, కాట్రేవ్ పల్లి గ్రామంలో 26, ఖానాపూర్ గ్రామంలో 12 మంది, రుద్రసముద్రం గ్రామంలో 11 మంది, పారేవుల గ్రామంలో 10 మంది లబ్ధిదారులకు..మొత్తం 5 గ్రామాల్లో 78 మంది లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...లబ్ధిదారులు త్వరగా ఇండ్లు కోవాలని, రెండో విడతలో మరికొన్ని ఇండ్లను సైతం కేటాయిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై గిట్టని వారు లేని పోని ప్రచారం చేస్తారని, అలాంటి వాటిని గట్టిగా తిప్పికొట్టాలని సూచించారు. ఇప్పటికే చాలా మంది లబ్ధిదారులకు తొలి విడత లక్ష రూపాయలు అకౌంట్లలో జమ అయ్యాయని, వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్లుగా ఒక్క ఇంటిని కేటాయించలేదని, అప్పుడు ఇప్పుడు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను అందించింది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, ఎ.రవి కుమార్, కోళ్ల వెంకటేష్, కావలి తాయప్ప, మార్కెట్ డైరెక్టర్లు పారేవుల విష్ణు, శాలం, నాయకులు శంషుద్దీన్, కట్టా వెంకటేష్, కావలి ఆంజనేయులు, చెన్నయ్య గౌడ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, ఎంపీడీవో రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## - కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా వ్యాధులు రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి అనంతరం సీజనల్ వ్యాధులు వ్యాప్తి, ముందస్తు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు. పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పారిశుధ్య చర్యలు, ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదు కాకుండా ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఇండ్లల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, మెదడు వాపు,చికెన్ గున్యా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు. ఇంటి చుట్టూ ఫ్రెష్ వాటర్ నిల్వ ఉండటం వలన దోమలు లార్వా వృద్ధి చెంది ఈ దోమల కాటు ద్వారా డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాపిస్తుందని అన్నారు.పగటి పూట దోమ కాటు ద్వారా డెంగ్యూ వ్యాపిస్తుందని అన్నారు. దోమలు పెరగకుండా క్రింది సూచనలు పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ ఇంటిలో పక్షులు నీరు తాగేందుకు వాడే నీటి తొట్లు,బకెట్ లు, సాసర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు,వాటర్ కూలర్‌లు ఫ్లోర్ ట్రైల్స్‌లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరగడానికి అవకాశం ఉందని అన్నారు.నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు చెత్త డబ్బాలు కూడా ఖాళీ చేసి శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇంటిలోకిఎటువంటి చిన్న స్పేస్ ఉన్నా దోమలు ప్రవేశిస్తాయని, ఇంటి తలుపులు,కిటికీలు సాయంత్రం మూసి ఉంచాలని,దోమ తెరలు వాడాలని, మెష్ డోర్‌లు తలుపులు, కిటికీలకు బిగించుకోవాలని సూచించారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు, బోద కాలు వ్యాపిస్తాయని అన్నారు. దోమల కాటు గురి కాకుండా ఫుల్ స్లీవ్ షర్ట్ ధరించడం, బాడీకి ఒడో మాస్ క్రీం రాయడం,హిట్ స్ప్రే చేయడం,దోమల నివారణ లిక్విడ్ వాడడం చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, పరిసరాలు, నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. దోమలు నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని అన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.కృష్ణ,డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డా.శశి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అచ్చంపేట డివిజన్ మిషన్ భగీరథ మరియు ఆర్డబ్ల్యూఎస్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతిగ్రామానికి తాగునీరు అందించే విషయంలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని,మిషన్ భగీరథ మరియు రూరల్ వాటర్ సప్లై అధికారులు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేయాలని నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,గత వారం రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు ఎక్కడైనా పైపులు డ్యామేజ్ మరియు నీరు కలుషితం కావడం వంటి సంఘటనలు జరిగితే వెంటనే చర్యలు చేపట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని, ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డీఈ, ఏఈలు అధికారులు పాల్గొన్నారు.

## జూరాలప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

### - ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి 3 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం



**ధరూర్ మేజర్ న్యూస్ :** జూరాల ప్రాజెక్టు నుంచి 26 క్రస్ట్ గేట్లు తెరిచి దిగువన శ్రీశైలం ప్రాజెక్టుకు రెండు లక్షల 70 వేల క్యూసెక్కుల నీటి విడుదల మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 2,98,000 భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది జూరాల ప్రాజెక్టు నుంచి 26 క్రస్టు గేట్లు తెరిచి దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు 2,67,527 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆవిరి రూపంలో 43 క్యూసెక్కుల నీరు, ఎడమ కాల్వ ద్వారా 820 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 680 క్యూసెక్కుల నీటిని, సమాంతర కళా ద్వారా 600 క్యూసెక్కుల నీటిని, బీమా లిఫ్టు 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని మొత్తం ప్రాజెక్టు నుంచి 2,69,670 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 7,855 టీఎంసీలు ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## ఆర్‌ఓబి. సర్వీస్ రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన

### - దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర పట్టణంలో. 1కోటి 10 లక్షల నిధులతో మహబూబ్ నగర్ – రాయచూర్ రోడ్డు నుండి పట్టణంలోకి వెళ్లే సర్వీస్ రోడ్డు నిర్మాణానికి మరియు రాయచూర్ వైపు సబ్ వర్క్ పనులకు నిర్వహించిన భూమి పూజ సోమవారం నాడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి శిలాఫలనికి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంజిల్ రెడ్డి .కొండ గోవర్ధన్ రెడ్డి. కొండ అంజన్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి. కె జవహర్ .రఘువీర వర్మ. కురుమన్న దేవరకద్ర మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
26 ఆగష్టు 2025

## రాంచందర్ సాకరే సేవలు చిరస్మరణీయం

### - ఆ కుటుంబానికి అండగా ఉంటా ఎంపి.డికె.అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాంచందర్ సాకరే చేసిన సేవలు చిరస్మరణీయం అని పాలమూరు ఎంపి డికే.అరుణ అన్నారు.సోమవారం ఆయన దినఖర్మ సందర్భంగా నారాయణపేటకు వచ్చి ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణానికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, అడ్వకేట్ రఘువీర్ యాదవ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రాఘుపాల్,పట్టణ మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీల అమలుకై బీజేపీ ధర్నా



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేయాలంటూ ధర్నా నిర్వహించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, మహిళలకు, పెన్షన్ దారులకు, ఉద్యమకారులకు,ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రభుత్వం తక్షణమే హామీలన్నింటినీ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేస్తూ, డిటి సువర్ణకు మెమోరండంను సమర్పించారు. మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, శ్రీనివాస్, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, యాదయ్య, చంద్రప్రకాశ్ రెడ్డి, రమేష్, రాఘవేంద్ర చారి, రాఘవేందర్, బస్వరాజ్, శేఖర్, నరేందర్, వెంకటేష్, సంపత్, సురేష్, నరేందర్ గౌడ్, శివాజీ పాల్గొన్నారు.

## 108, 102 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన అధికారి



**రాజోలి మేజర్ న్యూస్:** గర్భవతులు డెలివరీ సమయంలో హాస్పిటల్ కి వెళ్లడానికి 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలి. రాజోలి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన 108 జిల్లా అధికారి డి రత్నమయ్య. వీధిలో భాగంగా ఈరోజు వడ్డేపల్లి 108 అంబులెన్స్ లోని రికార్డులు పరిశీలించడం జరిగింది. అలాగని ఆక్సిజన్ మరియు మెడికల్ ఎక్విప్మెంట్ మరియు మెడిసిన్స్ చెక్ చేయడం జరిగింది. అత్యవసర సమయంలో హాస్పిటల్‌కి వెళ్లడానికి 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరడమైనది. ఈ సందర్భంగా రాజోలి ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ మధు బాబు మాట్లాడుతూ రాజోలి మండల ప్రజలందరూ అత్యవసర పరిస్థితుల్లో 102 మరియు 108 కాల్ చేసి వినియోగించుకో వాల్సిందిగా కోరడమైనది. 108 కి కాల్ చేసిన ప్రతి ఒక్కరికి దగ్గరకు మా సిబ్బంది తక్షణమే బయలుదేరి 10 నుంచి 15 నిమిషాలలో సేవలందించడానికి సిద్ధంగా ఉన్న 108 అంబులెన్స్‌ఉన్నాయన్నారు.

## ఎమ్మెల్యే అభయహస్తంని అందజేసిన మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో విలేకరుల కాలనీ 8వ వార్డులోమరణించిన చాకలి మడేల్ కుటుంబానికి ఐదువేల ఆర్థిక సహాయం5000 రూపాయలు అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి. వనపర్తి పట్టణంలోని విలేకరుల కాలనీకి చెందినటువంటి చాకలి మడేల్ మరణించడం జరిగింది స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మెగారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజవర్గ సమన్యాయకర్త లక్కాకుల సతీష్ ద్వారా ఆర్థిక సాయం అంద జేయడం జరిగింది ఇందులో భాగంగా మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ బొం గుని శివ గుజ్జుల నరసింహ వి బండలయ్య సిరివాటి మసికొండ వెంకటేష్ రాము ధర్మ వెంకటస్వామి శివ పాల్గొనడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.

# నానో యూరియాతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు

### - పోషక విలువల సామర్థ్యం ఎక్కువ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజన కరణిగా ఉన్న నానో యూరియాను రైతులు వాడాలని మండల వ్యవసాయ అధికారి కరుణశ్రీ రైతులకు సూచించారు నానో యూరియా అనేది నా నో టెక్నాలజీ సాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు దీని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు మొక్కలను సమర్ధవంతంగా నత్రజని అందిస్తుందని పంట దిగుబడి పెంచడంలో సహాయపడుతుందని సాంప్రదాయ యూరియా వాడడం వల్ల పర్యావరణ కాలుష్యము భూగర్భ జల వనరుల కు ఇబ్బంది కలగడమే కాకుండా నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందని తెలిపారు సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడంఇది మట్టి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని వివరించారు అధిక దిగుబడితోపాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయపడుతుంది అని తెలిపారు నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల రవాణా నిల్వ చేయడం సులభతరం పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయని ఆలోచనలో రైతులు ఉన్నారని పంట ఆరోగ్యం నాణ్యమైన ఉత్పత్తికి పచ్చి రొట్టె సేంద్రియ జీవన ఎరువులు ఉపయోగపడతాయో నానో యూరియా వలన కూడా అంతే ఉపయోగపడుతుందని అన్నారు పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు దీటుగా నానో ఎరువులు పనిచేస్తుంది సాంప్రదాయ యూరియా మాత్రమే వాయువుగా మారి వాతావరణంలోనికి విడుదలై పర్యావ రణానికి హాని చేస్తుందని రసాయన యూరియా అధికంగా వాడకం వల్ల పొటాష్ ఫాస్ఫరస్ లభ్యతనం తగ్గిస్తుందని నత్రజని వేగంగా విడుదల చేస్తే సాంప్రదాయ యూరియా అంటే నానో ఏరియా చాలా మేలని వ్యవసాయ అధికారి తెలిపారు గ్రామంలో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు నానో యూరియా పంట పొలాలకు పిచికారి చేయడం వల్ల తక్కువ తెగుళ్లు ఉంటాయని ఆమె వివరించారు రైతులకు నానో యూనియా వాడటంపై అధిక ప్రయోజనాలు పంట పొలాలకు అధిక దిగుబడి పైన అవగాహన సదస్సులు కల్పిస్తామని ఏవో తెలిపారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ : సిక్తా పట్నాయక్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైరిస్క్, నాన్ ప్రైమీ, ప్రైమి, ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ డీడీ, క్యాలెండర్‌లో పూర్తి వివరాలు వాటి సంఖ్యలతో సహా నమోదు చేయాలన్నారు. ఆస్పత్రిలో జరిగే ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోజువారి ఓ పీ వివరాలను అడిగి ఎక్కువగా ఎలాంటి రుగ్మతలతో వస్తున్నారని డాక్టర్‌ను ప్రశ్నించగా రోజూ 100 నుంచి 120 మంది వివిధ రకాల రుగ్మతలతో వస్తారని కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుతం ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారితో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేసుకుని ఆసుపత్రి బయట బస్సు కోసం ఎదురుచూస్తున్న ఓ వృద్ధురాలిని గమనించిన కలెక్టర్ ఆ వృద్ధురాలికి ఎలాంటి వైద్య పరీక్షలు చేశారని లోపల ఉన్న వైద్యురాలిని బయటికి పిలిచి మరీ వాకబు చేశారు. వృద్ధురాలికి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ సాయి లక్ష్మి, డాక్టర్ ఐశ్వర్య మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లాల్ కోట దళితులకు ఇండ్లు మంజూరు చేయాలంటూ ధర్నా



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** నిరుపేదదళితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలంటూ సోమవారం లాల్‌కోట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్తున్న క్షేత్రస్థాయిలో ఇల్లు లేని అర్హత ఉన్న దళితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని బిజెపి నాయకులు కావలి ఆంజనేయులు విమర్శించారు. గ్రామంలోని హరిజనవాడలో సుమారు 10 నుంచి 15 మంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో మొదటి విడత కింద 22 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని వాటిలో ఒక్కటి కూడా దళితులకు కేటాయించకపోవడం దారుణమన్నారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద దళితులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయింపు చేయకపోవడం దళితులను మోసం చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే దళితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.హరిజనవాడలో డ్రైనేజీ, రోడ్డు లేకపోవడం వల్ల ఇటీవల కురిసిన వర్షాల వల్ల రోడ్ల పైన మురుగునీరు వల్ల రోగాల బారిన పడుతున్నారని వెంటనే హరిజనవాడలోని కాలనీలో డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఎవరైనా ఇల్లు లేక స్థలం ఉండి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకునే దళితులు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ కార్యదర్శి రాజు తెలిపారు. నిర్మాణం చేసుకునే దళితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు, దళితులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్ :** శిథిలావస్థలో ఉండే బాలికల జూనియర్ కళాశాల వెనకాల ఉండే కాలేజీభవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సిపిఎంపార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. వనపర్తి బాలికల జూనియర్ కళాశాల వెనకాల్లో శిథిలావస్థలో ఉండే భవనాన్ని కూల్చి అన్యాక్రాంతం కాకుండా తిరిగి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఇక్కడ చదువుకునే విద్యార్థినీలకు డైనింగ్ హాల్ లేక తినడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ మధ్యకాలంలో కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నందున విద్యాసంస్థలకు సంబంధించిన భవనాన్ని తిరిగి విద్యాసంస్థలకే వినియోగించాలని 14వ వార్డులా అంగన్వాడి కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్నరు ఈ యొక్క భవనాన్ని కూల్చి కొత్త భవనం నిర్మించి అంగన్వాడీ కేంద్రానికి కానీ లేదా విద్యార్థినీలకు డైనింగ్ హాల్ కొరకు వినియోగించాలని కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ సిపిఎం పార్టీ , టౌన్ కార్యదర్శి, పరమేశ్వర చారి,టౌన్ కమిటీ సభ్యులు ,డి, కురుమయ్య ,జి, బాలస్వామి ,జి ,గట్టయ్య ,జి, మదన్ ,రాబర్ట్ ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడు యూరియా అందించాలని బిఆర్ఎస్ నిరసన



**గోపాలపేట మెజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడు యూరియా అందించాలని బిఆర్ఎస్ నాయకులు సింగల్ విండో కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తంచేశారు సోమవారం సింగిల్ విండో కార్యాలయం దగ్గర రైతులకు ఆధార్ కార్డుకు రెండు సంచుల ప్రకారం యూరియా ఇవ్వడంతో టిఆర్ఎస్ నాయకులు కార్యాలయం దగ్గరకు వెళ్లి రైతులకు సరిపడు యూరియా అందించాలని ఏవో కరుణశ్రీ ప్రశ్నించారు రెండు సంచులు ఇస్తే రైతులకు ఏ విధంగా సరిపోతుందని అడిగారు రైతులకు ఎకరాల చొప్పున యూరియా అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు వెంటనే సరిపడి యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు పంట పొలాల్లో ఉండవలసిన రైతులు ఎరువుల దుకాణాలు ముందుక్యూలైన్‌లో ఉండవలసిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు కార్యాలయం దగ్గరకి ఎస్ఐ నరేష్ కుమార్ వచ్చి రైతులను నాయకులను సర్ది చెప్పారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాలరాజు వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి మతిన్ మన్యం నాయక్ నల్లవోతు వెంకటేష్ వడ్డే గోపాల్ జహంగీర్ గాజుల శీను రమేష్ తదితరులున్నారు

## ఘనంగా బీపీ మండల్ 107వ జయంతి వేడుకలు

### - బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తకోట చౌరస్తా లోబిపి మండల్ (బిందేశ్వర ప్రసాద్ మండల్) 107 వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గౌనికాడి రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా రాములుయాదవ్ మాట్లాడుతూ సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని బీపీ మండల్ సూచించిన 40 అంశాలలో ఉద్యోగ విద్య ఉద్యోగ రిజర్వేషన్ అంశం మాత్రమే 27% రిజర్వేషన్ మాత్రమే అమలు చేయడం జరుగుతుంది .మిగతా 39 అంశాలు కూడా అమలు చేసినప్పుడే ఈ భారత దేశంలో అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని ప్రగాఢంగా విశ్వసించిన వ్యక్తి మండల్ అని ఆయన గురించి ఆయన సేవలను గుర్తుచేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హొటల్ కురుమూర్తి, కొత్త గంగాధర్, శేఖర్, సంతోష్, భాస్కర్, కృష్ణయ్య గౌడ్, గట్టు యాదవ్, శ్రీనివాస్ చారి, పరుశురామ్, జహంగీర్, నజీర్, కిషన్ నాయక్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - కమీషనర్ మొహమూద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ మొహమూద్ షేక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో వినాయకచవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకో వాలని పిలుపునిచ్చారు. రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణం కాలుష్యం అవుతుందని సూచించారు, కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు, మట్టి విగ్రహాలతో ఎలాంటి కాలుష్యం ఉండదని, అందరూ మట్టి విగ్రహాలను పూజించాలని కమిషనర్ కోరారు. పర్యావరణ ఇంజనీర్ శివ, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్స్ ఉన్నారు.

## డంపింగ్ యార్డును పూడ్చిన వ్యక్తికి నోటీసులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బుద్ధారం లక్ష్మితాండా గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్ ను పూడ్చిన వ్యక్తికి నోటీసు అందించినట్లు ఇన్చార్జి ఎంపీడీవో భవాని ప్రకటన తెలిపారు లక్ష్మీ తండా గ్రామపంచాయతీలో గత ప్రభుత్వంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం కోసం 590 సర్వే నెంబరు లోని భూమిని తాసిల్దార్ కేటాయించడం జరిగిందని ఆ భూమిలో ఉన్న డంపింగ్ యార్డ్ ను పూడ్చడంతో అతనిపై చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులు ఇక్కట్లు

## - సమస్యలు పరిష్కరించాలని రైతుల పక్షాన బీజేపీ వినతి



**లింగాల, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి మండల ఎన్నికల ఇంచార్జి, బిజెపి జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గువ్వని నవీన్ ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతమ్మ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనలతో ప్రజలు విసుకు చెందాలని ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా విస్మరించిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో యూరియా, ఇతర రసాయన ఎరువుల కొరత రైతులను తీవ్రమైన ఇబ్బందుల్లోకి నెట్టేసిందని తెలిపారు.రైతులకు ఎరువులు సమయానికి అందకపోవడం వల్ల పంట నష్టాలు తప్పడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన వ్యూహంతో ముందుకువచ్చి, ఎరువుల సరఫరా నిరవధికంగా అందుబాటు లో ఉండేలా చర్యలుతీసుకోవాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల ను ఉన్నతాధికారులకు నివేదించాలని కోరతూ తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. బీజేపీ రైతుల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు గువ్వని నవీన్, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి అఖిల్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణు చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు శవ్వ సైదులు యాదవ్ , కోళ్ల శ్రీనివాసులు, బీజేవైఎం మండల అధ్యక్షులు సాయి సాగర్, హేమంత్, శంకర్, మహేష్ ,రాములు శ్రీశైలం, చందు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సంపూర్ణంగా యూరియాను అందించాలని సింగల్ విండో కార్యాలయం ముందు ధర్నా చేసిన బిఆర్ఎస్ నాయకులు



**కొత్తకోటరూరల్ మేజర్‌న్యూస్:** వర్షాకాలంలోరైతులకు సరిపడు యూరియా అందించాలని బిఆర్ఎస్ నాయకులు సింగల్ విండో కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు సంచులు ఇస్తే రైతులకు ఏ విధంగా సరిపోతుందని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. రైతులకు ఎకరాల చొప్పున యూరియా అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు వెంటనే సరిపడి యూరియా ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు పంట పొలాల్లో ఉండవలసిన రైతులు ఎరువుల దుకాణాలు ముందు క్యూలైన్‌లో ఉండవలసిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. గతబిఆర్ఎస్ ప్రభుత్వంలో మాధ్య ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ముందుచూపుతో సంవత్సరానికి సరిపడా యూరియాను రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా సమకూర్చేవారు రైతులకు యూరియా కావాలంటే సింగల్ విండో కార్యాలయం దగ్గర మనుషులకు బదులుగా చెప్పులు కవర్లు లైన్లో పెట్టాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియాను సమకూర్చాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది .ఎస్ఐ ఆనంద్ వచ్చి రైతులను నాయకులను సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రైతులకు యూరియా, రసాయన ఎరువుల కొరత ఉందని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి హాజరై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా విస్మరించిందన్నారు, రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తహసిల్దార్‌కు వివరించారు, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఎరువుల కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కృష్ణగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బొడ నరసిహ్మా, పట్టణ అధ్యక్షులు బబిదేవ్, జిల్లా కాన్సిల్ సభ్యులు కిష్టారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు రహ్మతులా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, గగధర్, మండల ప్రధాన కార్యదర్శులు బచలకుర శ్రీశైలం, శ్రీను ముదిరాజ్, నప శివ, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, రాజశేఖర్, పానుగంటి శివ, మంద రాజురెడ్డి, లిగారెడ్డి, నాగరాజు, సురేష్ గౌడ్, వెంకటేష్, వినయ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పెన్షన్ దారుల మహాగర్జనకు సిద్ధం కావాలి

## - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ ఆడెపు నాగార్జున మాదిగ



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలంలోని మర్రిపల్లి గ్రామంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో ఎమ్మార్పీఎస్ గ్రామాధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ అడెపునాగర్జున్ మాదిగ హాజరై మాట్లాడుతూ "వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ పెంచాలి" అని డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టులో వృద్ధులు, వితంతువులు, బీడీ, గీత, కుష్టు, ఎయిడ్స్, వంటరి మహిళలకు రూ.2000 నుండి రూ.4000 వరకు, వికలాంగులకు రూ.4000 నుండి రూ.6000 వరకు, కండరాల బలహీనత బాధితులకు రూ.15000 వరకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. వచ్చే నెల 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే పెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26న అచ్చంపేటలో జరుగనున్న పెన్షన్ దారుల సన్నాహక సభకు మహాజన నేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. గ్రామం నుండి ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరై ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, అచ్చంపేట ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కొయ్యల వెంకటేష్ పాల్గొన్నారు.

## కొత్తయాపట్ల పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతుల ప్రారంభం

- హాజరైన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, జిహెచ్ఎం జియావుద్దీన్
- ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని పేద ప్రజలు వినియోగించుకోవాలి : ఎంఈఓ శ్రీనివాసరెడ్డి




**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దకారుపాముల కాంప్లెక్స్ పరిధిలోని కొత్తయాపట్ల ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్య ప్రారంభ దశలోనే పిల్లలకు బలమైన పునాది అవసరం. అందుకోసమే ప్రభుత్వం పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించిందని పేర్కొన్నారు. గ్రామస్తులు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, చిన్నారులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎండిఖాజా జియావుద్దీన్, సిఆర్పిలు మురళి, ఈశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి ప్రత్యూష, చైర్మన్, అంగన్వాడీ టీచర్ గీత, గ్రామ సర్పంచ్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముఖచిత్ర గుర్తింపు ద్వారా సామాజిక పింఛన్లు



**వనపర్తి, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఇచ్చే సామాజిక పింఛన్లు ఇక నుండి ముఖ చిత్ర గుర్తింపు ద్వారా ఇవ్వనున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తనఛాంబర్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల ద్వారా పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి ముఖ చిత్ర గుర్తింపుకు 74 సెల్ ఫోన్లను కలెక్టర్ తన చేతుల మీదుగా అందజేశారు. వనపర్తి జిల్లాలో వృద్ధాప్య, ఒంటరి మహిళలకు, చేనేత తదితర సామాజిక పింఛన్లు మొత్తం 71 వేల పై చిలుకు మంది లబ్ధిదారులు పింఛన్లు తీసుకుంటుండగా దాదాపు సగం మందికి ప్రతి నెల నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండగా మిగిలిన దాదాపు 32వేల మంది పింఛనుదారులకు165 గ్రామ పంచాయతీల్లో పోస్టాఫీసులలో పింఛను ఇస్తున్నారు. ఈ165 గ్రామపంచాయతీల్లో కొంత మంది పింఛనుదారులకు ఆధార్ కార్డు ప్రకారం వేలి ముద్రల గుర్తింపు జరగక ఇబ్బందులు పడుతున్నారు. ఇక నుండి సెల్ ఫోన్ లో ప్రత్యేక యాప్ డౌన్లోడ్ చేసుకొని ముఖ చిత్ర గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేయనున్నారు. ఇక నుండి వేలి ముద్రల గుర్తింపు ఇబ్బంది లేకుండా ముఖ చిత్రం గుర్తింపు ద్వారా పోస్టాఫీసుల్లో పింఛన్లు ఇవ్వనున్నారు. దీనికోసం సోమవారం పోస్టాఫీస్ అధికారికి 74 ముఖ చిత్ర గుర్తింపు చేసే సెల్ ఫోన్లను కలెక్టర్ అందజేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం నుండి ప్రభాకర్, పోస్టాఫీస్ సిబ్బంది ఉన్నారు.

## పద్మశాలి నూతన సంఘం అధ్యక్షులుగా కోటా కిషోర్ ఎన్నిక



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాల్లో సోమవారం జరిగిన పద్మశాలి ముఖ్య నాయకుల సమావేశంలో పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు పద్మశాలి సంఘం అధ్యక్షులుగా కోట కిషోర్, ప్రధాన కార్యదర్శిగా పులిజాల రమేష్, కోశాధికారిగా దాసు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా పులిజాల యాదగిరి, మ్యాకల సత్యనారాయణ, కార్యదర్శులుగా గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్, మరియు సభ్యులుగా రంగ రాజు, గుజ్జుల పర్వతాలు, కుకుడాల శ్రీనివాసులు, మాకం సైదులు, సాక వెంకట్, క్యామ శేఖర్, దాసు సాయిబాబు, మాకం మహేష్, ఎల్లికంటి రవి, మాకం మహేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కోట కిషోర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు కోట దశరథం, పులిజాల శ్రీనివాసులు, వనం పర్వతాలు, గుజ్జరి నర్సింహ, పులిజాల వెంకటేశ్వర్లు, చిలువేరు ధనరాజ్, మహిళా సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల, వనం గీత, గుర్రం హైమావతి గార్ల ఆధ్వర్యంలో నూతన కమిటీకి ప్రమాణ స్వీకారం చేయించారు.

## కన్నుల పండుగగా టీఎల్ఎం మేళా



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం కన్నుల పండుగగా టిఎల్ఎం మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నరసింహులు, ఏఎంసీ చైర్మన్ హరలింగం, హాజరై తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంఈఓ నాగ్యా నాయక్ లతో కలిసి మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సృజనాత్మకతతో, పాఠ్యాంశాలు సులువుగా అర్థమయ్యేందుకు ఉపాధ్యాయులు తయారుచేసిన ఈటిఎల్ఎం ఎంతగానో ఉపయోగపడు తుందని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను,ఉజ్వల భవిష్యత్తుకు చేరుకోవడానికి ఇలాంటి బోధన మార్గదర్శకంగా ఉంటుందని, ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు విభిన్న ఆలోచన దృష్టిని పెంచడంలో దిక్సూచిగా ఉండగలదని,విద్యార్థుల మానసిక చలనాత్మక వృద్ధిచెందుతుందని,కృత్యాధార బోధన విద్యార్థులకు దీర్ఘకాల స్మృతిగా ఉండగలదని,ఉపాధ్యాయులు తయారుచేసిన ఈ బోధన అభ్యసన సామాగ్రి ఎంతో అద్భుతంగా ఉందని అన్నారు.ఈ మేళాలో, నవాబుపేట, కారుకొండ,లింగంపల్లి,కొల్లూరు కాంప్లెక్స్ ల వారిగా తెలుగు,ఆంగ్లం,గణితం పరిసరాల విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన టిఎల్ఎంను ఉపాధ్యాయులు ప్రదర్శించగా. తెలుగులో ప్రథమ బహుమతి పిఏస్ చౌదూర్,ద్వితీయ బహుమతి యుపిఏస్ తీగలపల్లి, తృతీయ బహుమతి యుపిఏస్ రుద్రారంకు రాగా,ఆంగ్లంలో ప్రథమ బహుమతి పిఏస్ కూచూర్,పిఏస్ కేశవపల్లి పొందగా, పరిసరాల విజ్ఞాన శాస్త్రంలో ప్రథమ బహుమతి పిఏస్ చెన్నారెడ్డిపల్లి,ద్వితీయ బహుమతి పిఏస్ కారకొండ నిల్వాగా, గణితంలో ప్రథమ బహుమతి పిఏస్ సిద్దోటం,ద్వితీయ బహుమతి పిఏస్ కే.జి.తండాకు లభించాయి. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,జహీర్,భూపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, నవాబుపేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,రుద్రారం కృష్ణయ్య గౌడ్, నీలకంఠ, సత్యం, ఆనంద్, నరసింహులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు దశరథ్ నాయక్, శ్రీకాంత్, చెన్నకిష్టయ్య, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు యాదయ్య, రాములు, శ్రీనివాస్, సుధీర్, భూపతి సింగ్, గోపాల్ అయాజ్, నర్మద, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

- హామీలు నిలబెట్టుకోకపోతే ప్రజాభవన్ ముట్టడిస్తాం
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని ఉద్యోగభద్రత ఈఎస్ఐపిఎఫ్ తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మహా ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా వైద్యాధికారి డిఎం %ఆ% హెచ్ఓ రవికుమార్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఫిక్స్ వేతనం 18వేల రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకపోగా ఆశ కార్యకర్తలపై నిర్బంధాలు పెరిగాయని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారని ఆయన అన్నారు. పైగా ఆశ వర్కర్లు పనిచేయడం లేదని ప్రభుత్వం చెప్పడం సరైన మాట కాదని ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు కాబట్టి %ఔనా% వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సంస్థ ఆశ వర్కర్లను గుర్తించిందని అలాంటి సంస్థ గుర్తించిన ప్రభుత్వ మాత్రం పనిచేయడం లేదని చెప్పడం సరి అయినపద్ధతి కాదని ఆయన అన్నారు. మరోకవైపు ప్రక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం చెల్లిస్తూ 1,50,000 గ్రాటిటీ అమలు చేస్తూ 180 రోజుల ప్రసూతి సెలవులు ప్రకటించిన అక్కడి ప్రభుత్వం మరి తెలంగాణ ప్రభుత్వం ఆశాల సమస్యలు ఎందుకు పరిష్కారం చేయదని ఆయన ప్రశ్నించారు. లక్షల కొద్ది రూపాయల జీతాలతో మరొకరు అతి తక్కువ వేతనాలతో కార్మికులు పనిచేస్తున్నారని ఇలాంటి అసమానతలు కొనసాగుతున్న ముఖ్యమంత్రి మాత్రం సమాజంలో అసమానతలు పోవాలని చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.. అందులో భాగంగా ఆశ వర్కర్లకి ఇవ్వాల్సిన లెప్రసీ ఎలక్షన్స్ డ్యూటీ డబ్బులు ఆరు నెలల కరోనా రిస్క్ అలవెన్స్ ఇదేమి చెల్లించకుండా పెండింగ్లో ఉంచుకున్నాయని ఆయన అన్నారు.. ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే ప్రజా భవన్ ముట్టడిస్తామని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య శంకర్ నాయక్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ ఉపాధ్యక్షురాలు వసుంధర శివలీల జయమ్మ వరలక్ష్మి శశికళ కృష్ణవేణి చంద్రకళ శ్రీదేవి మానస భాగ్య అలివేల మంజుల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలి



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ ముంపు భూముల రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో భాగంగా తీగలపల్లి రెవెన్యూ శివారులోని పేదల రిజర్వాయర్లో ముంపుగురైన భూముల రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ మరియు తీగలపల్లి గ్రామ భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో కోడేరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్‌కు మెమోరండం అందజేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్లో భూములు కోల్పోయిన రైతులకు 10 సంవత్సరాలు కావస్తున్న నేటికీ నష్టపరిహారం చెల్లించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వనిదే వారి పట్టా భూముల్లో ప్రభుత్వం ఎలాంటి పనులు చేపట్టకూడదని భూ సేకరణ చట్టం నిర్దేశిస్తున్నప్పటికీ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన నిలదీశారు. ముంపు భూముల రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండానే రెవెన్యూ రికార్డుల్లో రైతుల పేర్లు పార్ట్ బిబి ఉంచారని ఆరోపించారు.జిల్లా అధికారుల చుట్టూ బాధిత రైతులు 10 సంవత్సరాలుగా చెప్పులు అరిగేలా తిరుగుతున్నా స్పందించడం లేదని అన్నారు. వాస్తవ బాధిత రైతులను పక్కన పెట్టేసి కనీసం రికార్డుల్లో కూడా భూమి లేని నకిలీ రైతుల పేరుతో అవార్డులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు తక్షణ చర్యలను చేపట్టి ముంపు భూముల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తీగలపల్లి గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రేనయ్య, భూనిర్వాసుల కమిటీ కార్యదర్శి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు స్వామి ,రాములు, మంతయ్య, బాలమ్మ, శేషయ్య, రాముడు, ఆవాజ్ సంఘం మండల నాయకుడు ఎండి. మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చెస్ బోర్డులు పంపిణీ



**రాజోలి మేజర్ న్యూస్:** ఈ రోజు అలంపూర్ నియోజకవర్గం లోని అలంపూర్ రాజోలి మండలాల ప్రభుత్వ పాఠశాలలకు పాలమూరుఎన్ ఆర్ఐ ఫోరమ్ నుండి చెస్‌బోర్డ్‌ల పంపిణీ కార్యక్రమంలో నిర్వహించారు. ఎన్ ఆర్ ఐ ఫోరమ్ చైర్మన్ రవి ప్రకాష్ రెడ్డి,ఎన్ ఆర్ఐ మహబూబ్‌నగర్ జిల్లా కోఆర్డనేటర్ మైపాల్ రెడ్డి, రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు మేధో శక్తి ఆలోచన దృక్పథంతో కుడి ఆట చెస్ అని అందరు కూడా చెస్ మీద మంచి పట్టు సాధించి భవిష్యత్‌లో మంచిచదువుతో పాటుమంచి తెలివితేటలతో ఉండాలని తెలిపారు. అలంపూర్ ఎంఇఓ %=% అశోక్ కుమార్ రాజోలి మండల ఎంఇఓ భగీరథ రెడ్డి, రెండు మండలాల ప్రధానోపాధ్యాయులు ఎంవి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ %వా% హానిమిరెడ్డి వారి సభ్యులు,రాజోలి మండల బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు సూధకర్,బసవరాజు, పాల్గొన్నారు.

## విద్యార్థిదశ నుండే సంస్కృతి విలువలు అలవడాలి : డా. బాలు యాదవ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాటికొండలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జ్యామెట్రికల్ బాక్సులు మరియు పెన్నులు బహుకరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. బాలు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మానవతా విలువలతో పాటు భారతీయ సంస్కృతి, వారసత్వ విలువలను అలవర్చుకోవాలి అన్నారు. ఇలాంటి సేవా భావం కలిగిన సంస్థల ద్వారా మనలో కూడా సేవా స్ఫూర్తి పెంపొందుతుంది. భవిష్యత్తులో మనం ప్రయోజకులు అయిన తర్వాత సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచించారు. భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ప్రతినిధి పాండురంగం మాట్లాడుతూ ,విద్యార్థులు భారతీయ సంస్కృతికి సంబంధించిన కథలు, పాటలు నేర్చుకోవాలి అన్నారు.వాటి ద్వారా క్రమశిక్షణ పెంపొందుతుంది. క్రమశిక్షణతో ఉన్నవారి భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఎస్. భూషణ్ పాండే, నిర్వాహక కార్యదర్శి చంద్రుడు, కోశాధికారి వి. వెంకటేశ్వర గుప్త, సభ్యులు సురేష్ ధూత్, బస్వరాజ్, అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రజాపిత బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** విశ్వబంధుత్వ దినోత్సవం, రాజయోగిని దాది ప్రకాశమణి 18వపుణ్య స్మృతి దినం సందర్భంగా దేశవ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరంలో భాగంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం జిల్లా నారాయణపేట స్థానిక కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వారి సౌజన్యంతో సోమవారం రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంబించారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ ఆత్మరామ్ లయన్స్ క్లబ్ సభ్యులు, భీష్మరాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులైన డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి వారి మిత్రబృందంతో పాల్గొనడం జరిగింది. స్థానిక సేవ కేంద్రం ఇన్చార్జి బ్రహ్మకుమారి జయ మరియు మరికల్ సేవా కేంద్ర నిర్వాహకులు బ్రహ్మకుమారి సునీత, బికే అనసూయ, బ్రహ్మకుమారి కుమారులు పాల్గొన్నారు.

## రేపు కనకాచారి 20వ వర్ధంతి సభ

**పాలమూరు మేజర్‌న్యూస్:** ఈనెల27న కనకాచారి వర్ధంతి సభ మహబూబ్నగర్ జిల్లాకేంద్రంలోని రెడ్ క్రాస్ భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నామని కేకే మెమోరియల్ ట్రస్టు ప్రతినిధులు వామన్ కుమార్, నరసయ్య,భీమయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మానవ జీవన తాత్వికత అంశంపై సి.ఎస్. ఆర్ .ప్రసాద్, శాంతి కోసం అన్వేషణ సవాళ్లు అంశంపై ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఉపన్య సిస్తారని తెలిపారు. ప్రజాస్వామిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మత్స్యకారులకు అన్యాయం చేసిన గ్రామ పెత్తందారులు

**- ప్రజావాణిలో ఫిర్యాదు, వెంటనే కలెక్టర్ విచారణకు అధికారులకు ఆదేశం**

**- జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్**



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలోని అంకిళ్ల గ్రామంలోని ఓడేన్న చెరువు సిక్కమును రద్దుచేసి ఆ గ్రామ పెత్తందారులు మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేశారని జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ గంజి అంజనేయులు ఆరోపించారు. సోమవారం గ్రామ ప్రాథమిక మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వెంకటయ్య, గ్రామ పెద్దలతో కలిసి ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చెరువు మత్స్యకారులకే చెందుతుందని 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం రాతపూర్వకంగా రాసి ఇచ్చిందని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఆ గ్రామానికి సంబంధించిన కొందరు పెత్తందారులు, అగ్రకులాలు కలిసి కుట్రపూరితంగా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, గ్రామ పెద్దలకు తెలియజేయకుండా కనీసం నోటీసు ఇవ్వకుండా సిక్కం రద్దు చేయడం అన్యాయమన్నారు. 30 ఏళ్లుగా ప్రతి ఏడాది ప్రభుత్వానికి రుసుము చెల్లించినట్లు ఆధారాలను కలెక్టర్ చూపించినట్లు వారు వెల్లడించారు. ఈ చెరువు పై 40 మత్స్యకారుల సభ్యత్వం ఉందని, దాదాపు 400 మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. విషయం విన్న జిల్లా కలెక్టర్ తక్షణమే ఎమ్మార్వో ను సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించారు. సిక్కం ఉన్నట్లు తేలితే తప్పక మత్స్యకారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలైన కావలి చెన్నయ్య, మాదారం కృష్ణయ్య, జె పెంటయ్య, ఎల్లపు లక్ష్మయ్య, కావలి దస్తయ్య, ఎల్లపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్లు

**- పట్టించుకోని అధికారులు**

**- బీజేపీ నాయకుల సందర్శనతో వెలుగులోకి**



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం వెనకాల 3వ వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాలకు గతంలో ' మన ఊరు మనబడి ' పథకం క్రింద నూతన తరగతుల కొత్త భవనం నిధులు మంజూరు కావడం జరిగింది. ఈ విషయమై బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ మరియు వడ్డేపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ, పాఠశాల పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే పాత గోడల మీద కొత్త స్లాబును నిర్మిస్తున్నారు. ఇలా నిర్మిస్తే భవిష్యత్తులో గోడలు క్రుంగి కూలడం జరుగుతుంది. చిన్న పిల్లల ప్రాణాలు ఎందుకు పణంగా పెడుతున్నారు. ఇప్పుడు ఉన్న తరగతి గదులు కూడా పెచ్చులు ఊడి, వర్షం వస్తే లీకులు ఏర్పడి నీరు చేరి పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారు , తరగతులు నిర్వహించడం కూడా కష్టం అవుతుంది. ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ లేదు చుట్టూ కాంపౌండ్ లేదు చీకటి పడితే చిందులు వేయడానికి ఆకతాయిల వికృత చేష్టలకి అడ్డాగా మారుతోంది అని స్థానికులు చెబుతున్నారు. చిన్న పిల్లలను దృష్టిలో ఉంచుకుని దయచేసి అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము. త్వరలో పూర్తి నివేదికను కలెక్టర్ గారికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ నాగరాజు ,పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు , సంజన్న , మోహన్ యాదవ్ , శేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు తెల్చాకే ఎన్నికలకు వెళ్ళాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు తెల్చాకనే ఎన్నికలకు వెళ్లాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కోర్టు తీర్పును సాకుగా చూపి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయ కుండా బిసిలను మోసం చేస్తు న్నదని అన్నారు. వాస్తవానికి రాష్ట్రాలకు ప్రత్యేక హక్కుల ను రాజ్యాంగం కల్పించిందనీ ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16 (4)ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు లేదా, ఇతర సామా జిక వర్గాలకు తగిన ప్రాతిని ధ్యం లేదని భావిస్తే వారికి సరైన ఆధారాలను గుర్తిస్తే ( జనాభా లెక్కలు ఇతర శాస్త్రీయమైన ఆధారాలు) రిజర్వేషన్లు కల్పించవ చ్చునని అన్నారు.రాష్ట్రంలో కుల గణన ద్వారా ఇప్పుడు సరైన ఆధారాలు జనాభా లెక్కలు శాస్త్రీయంగా తేలా యి కాబట్టి నిశ్చితంగా రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు అమ లుపరచవచ్చ న్నారు. అలాగే ఆర్టికల్ 242 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు రిజర్వేషన్ల విష యంలో రాష్ట్రాలకు సంపూర్ణ అధికారాలు ఉన్నా యన్నారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992 ) ఆర్టిక ల్ 243 (ఓ) ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కోసం నియోజకవర్గాల ఏర్పా టు నియోజకవర్గాల రిజర్వేష న్లు వాటికి సంబంధించిన వివాదాలను న్యాయస్థానా లలో సవాలు చేయకూడదు అనే నిబంధన చేర్చారనీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే రాష్ట్రంలో తక్షణ మే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలా కాదని పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామనడం చూస్తే బిసి లను మోసం చేయడమేనని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు ప్రకటించాకనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేష న్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళితే బిసిలు . కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# భారతీయ సంస్కృతి, కళలు సాహిత్యం ఎంతో గొప్పవి

**- మండల విద్యాధికారి పి.మురళీ కృష్ణ**



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** విద్యార్థులలో పాఠశాల స్థాయి నుండి భారతీయ సంస్కృతి మరియు కళల పై అవగాహన కలిగి ఉండుటకై ఇండియన్ నేషనల్ కల్చరల్ సంస్థ వారు సోమవారం చిన్నచింతకుంట మండలంలో మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పి మురళీకృష్ణ హాజరయ్యారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ సంస్కృతి విశేషతను గొప్పతనాన్ని భారతీయ శిల్పకళా నృత్య రీతులు సాంప్రదాయాలు విద్యార్థులు చిన్ననాటి నుండి అభివృద్ధి పరుచుకునాలని సూచించారు ఈనాడు ప్రపంచ దేశాలన్నీ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి ఆచరిస్తున్నాయని తెలిపారు. ఈక్విజ్ పోటీల వల్ల విద్యార్థుల్లో జాతీయ భావనలు భారతీయ సంస్కృతి మరియు దేశభక్తి పెంపొందుతాయని తెలిపారు. ఇంటాఖ్ సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి ప్రశాంత్ కుమార్ ,సంపూర్ణ లకు మరియు ద్వితీయ బహుమతి సిద్ధార్థ, స్రవంతిలకు బహుమతి మురళీకృష్ణ నగదు బహుమతి అందజేయడం జరిగింది మరియు పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు అందజేయడం చేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ అసోసియేషన్‌కు చెందిన సత్యం నర్సింలు వెంకటరామిరెడ్డి మరియు చిన్న చింతకుంట మండలం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాధవి, జ్యోతిలక్ష్మి, తిరుపతయ్య, కురుమూర్తి శ్రీనివాసులు, తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

**- జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, మేజర్ న్యూస్:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయనీ తెలిపారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమీషన్ విడుదల చెయ్యండి : ఐజ రేషన్ డీలర్లు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల తాహసిల్దార్ ఆఫీస్ ముందు రేషన్ డీలర్ల సంఘం నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేసి తాసిల్దార్ జ్యోతి కి వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు అంటే ఐదు (5) నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నం డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయించుట గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు కలరు. ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్, మే నెలలవారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఆ తర్వాత 2025 జూన్, జూలై మరియు ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి రాత్రి 10 గం.వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు. ఏ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమచేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అప్పులపాలయ్యారు. కావునా మాయందు దయతలచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్ ను వేరు వేరుగా కాకుండా, పాత పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకే సారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని మా యొక్క ప్రార్ధన. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే. రాములు, మండల అధ్యక్షుడు పెద్ద శీను, డీలర్లు మేకల చిన్న శీను, రంగు ప్రతాప్, నర్సన్ గౌడ్, భీమయ్య, హనుమంతు గౌడ్, మహేశ్వరి, రంగు శివ, రంగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో ప్రకటించిన విధంగా ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కొందరికి మంజూరు చేసింది. వారికి మొదటి విడత ఇంటి బిల్లులు కూడా మంజూరు చేసింది అందుకు ధన్యవాదములు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా ఇల్లు మంజూరు అవుతావని ఆశతో, నమ్మకంతో ఇల్లు లేని వారు గత సంవత్సరము నుండి నివాసము లేకపోవడం వల్ల అప్పులు చేసుకొని ఇల్లు నిర్మించుకున్నారు. కానీ ప్రభుత్వం నిబంధనల ప్రకారం వారికి ఇల్లు మంజూరు కాలేదు. ఆ గ్రామపంచాయతీ కార్యదర్శులు మీకు ఇల్లు మంజూరు రాలేదని మీకు బిల్లులు రావని తెలియచేస్తున్నారు. ఇందువల్ల ఇలాంటి ఎన్నో కుటుంబాల వారు ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నారు. వాస్తవంగా వారికి గత 20 సంవత్సరముల దగ్గర నుండి వారికి ఇల్లు లేదు. గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు గాని లేవు కనుక వారిని గుర్తించి తప్పకుండా వారికి ఇల్లు మంజూరు చేసి ఇంటి బిల్లులు కూడా సకాలంలో అందించగలరని వారి తరపున ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాం. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా వారు ఆరు గ్యారెంటీలలో ఇల్లు లేదని ఆ దరఖాస్తులో పేర్కొన్నారు. కనుక వారిని మీ గ్రామ కార్యదర్శుల ద్వారా వారి యొక్క ఇంటి నిర్మాణ దశలను పూర్తిస్థాయిలో విచారణ చేసి ఇల్లు, ఇంటి బిల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్వాల్ అశోక్ మాదిగ, ఐజ ఆంజనేయులు మాదిగ, ఎస్పీ హనుమంతు మాదిగ, జూలకల్లు బుచ్చన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

**- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్.**

**- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఆశ వర్కర్లు.**






గద్వాల టౌన్ మేజర్ న్యూస్: ఆశా వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలతో పాటు, ఆశా వర్కర్స్ చేసిన పోరాటాల ఫలితంగా ఆశాలకు రూ.18వేలు ఫిక్స్ వేతనం ఇస్తామని,ఆశాల ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అదనపు పని భారాలాను మోపుతున్నారని విమర్శించారు. ఆశాలకు యూనిఫామ్స్ ఇవ్వకుండా, పండుగ సెలవులు ఇవ్వకుండా,నెల ముగింపులోపు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పారితోషకాలు తగ్గించే ఆలోచనలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఎలాంటి ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించడం లేదని, కనీసం చనిపోతే మట్టి ఖర్చులు కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ఆశాలకు ఏఎన్ఎంలుగా పదోన్నతులు ఇవ్వకుండా కొత్తగా నియామకాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం పండుగల సందర్భంగా కూడా తమ కుటుంబ సభ్యులతో కలిసి చేసుకునే అవకాశం కల్పించకుండా, పండగ రోజులలో కూడా డ్యూటీలు వేస్తున్నారని విమర్శించారు.యూనిఫామ్ ప్రభుత్వం ఇవ్వకపోతే, స్థానికంగా ఉన్న వైద్యాధికారులు మమ్మల్ని నివేదించడం ఏమిటని ప్రశ్నించారు.కావున ప్రభుత్వం తక్షణమే గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం 18వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని లేదా వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలని, 50 లక్షల ఇన్సూరెన్స్ చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, మట్టి ఖర్చుల కింద 50వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే దీర్ఘకాలిక ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ ఆశాలు కాంతమ్మ,సరస్వతి,సుజాత, పద్మ, నర్సింగమ్మ, నాగ ప్రమీల,మాధవి మమత, చెన్నమ్మ, అబేదా, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలి.

**- అఖిలపక్షం ధర్నాకు సంఘీభావం తెలిపిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల**



**జోగులాంబ గద్వాల మేజర్ న్యూస్ :** సోమవారం గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ నందు ప్రభుత్వం హామీ ఇచ్చిన 42 శాతము బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు పర్చాలి మరియు రాజ్యాంగం లో 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లను చేర్చాలి విద్య,ఉద్యోగ,ఉపాది,రాజకీయ రంగాల్లో అమలు చేయాలి అని అఖిలపక్షం ప్రజా బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి బాసు శ్యామల గారు సంఘీభావం తెలిపారు. అనంతరం, బీటి ప్రకాష్ మండల్ గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేస్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నదని అన్నారు.రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని,వెనుకబడిన వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని అని మండిపడ్డారు. విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని,అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని,బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు.చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని,ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ సాయుధ రైతంగా పోరాట పురిటిగడ్డ తెలంగాణలో బిజెపి విభజన,విద్వేష రాజకీయాలను తెలంగాణ సమాజం అంగీకరించదు...రాష్ట్రంలోని బిజెపి నాయకులు సైతం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని వెంటనే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తున్నదని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పై పై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.మోసపురిత కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వీడి,తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు,గంజిపేట రాజు, మధుసూదన్ బాబు, ఆతుకూరి రెహమాన్,డి.శేఖర్ నాయుడు,ఆటో ముక్బల్,వెంకటేష్ నాయుడు,రజిని బాబు,మరియు వివిధ పార్టీ నాయకులు,అఖిలపక్షం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతర పోరాటం

**- కేవీపీఎస్ నాయకుల పిలుపు.**




**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు దౌర్జన్యాలు పెరిగాయని, రాజ్యాంగ విలువలకు తిలోదకాలిస్తూ, బిజెపి అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకై పోరాడాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.పరంజ్యోతి కర్రెప్ప దళితులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయు జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్ల రద్దుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, మత ప్రాతిపాదికన దళితులపై దాడులు పెరిగాయని విమర్శించారు.భారత రాజ్యాంగంపై, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మనువాదులకు పోరాటాల ద్వారా దళితులు బుద్ధి చెప్పాలని అన్నారు. దళితుల అభివృద్ధికి ఉపయోగపడే రిజర్వేషన్లను రద్దుచేసి, పూర్తిగా మనుస్మృతిని అమలు చేసే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని దళితులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విభాగాలలో రిజర్వేషన్లు రద్దుచేసి దళితులను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అణిచివేయాలని చూస్తున్నదని విమర్శించారు. ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, లౌకిక శక్తులను కలుపుకొని రాజ్యాంగ పరిరక్షణ పోరాటాలు చేయాలని దళితులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ భూ పంపిణీకి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. దళిత యువకులకు స్వయం ఉపాధిని పెంపొందించేందుకు అవసరమైన రుణాలను అందించడంలో విఫలమైందని విమర్శించారు. ఇప్పటికి దళితవాడల్లో డ్రైనేజీ,వీధి దీపాలు,మంచినీటి సౌకర్యాలు,స్మశాన వాటికలు వంటి కనీసం మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. గ్రామాలలోని దళితవాడలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు చేయాలని, అదేవిధంగా వసతి గృహాలలో విద్యార్థులకు అందించే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించాలని అన్ని మండలాల్లోని కెవిపిఎస్ కార్యకర్తలు ఈ క్యాంపియన్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గట్టు మారెన్న, ఉదయ్, కిరణ్,విజయ్ కుమార్, ఎల్కూర్ సవారన్న, మధు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి, ఎస్ ఐ రజిత




**రేవల్లి మేజర్‌న్యూస్:** ఈనెల 27న ప్రారంభంకానున్న వినాయక చవితి వేడుకల మండపాలకు అనుమతులు తప్పనిసరి అని మండల ఎస్ఐ రజిత తెలిపారు. వినాయక చవితి పండుగను కులమాతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి వేరొకరి మనోభావాలు దెబ్బతినకుండా జరుపుకోవాలన్నారు .గ్రామంలలోని వినాయక కమిటీ సభ్యులు పోలీస్ తదితర శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమించి అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రజిత హెచ్చరించారు.

## వినాయక చవితి ఉత్సవానికి డీజే కు పర్మిషన్ లేదు. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవానికి డీజే కు పర్మిషన్ లేదని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు. సోమవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని డీజే యజమానులకు, ఆపరేటర్లకు డీజే అధిక ధ్వనితో ఊరేగింపు చేస్తున్నారని కౌన్సిలింగ్ చేయడం జరిగింది. వినాయక చవితి ఉత్సవాలకు డీజే కు ఎలాంటి పర్మిషన్ లేదని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు, అదేవిధంగా ముందస్తుగా తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సై మాధవరెడ్డి, డీజే యజమానులు, ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపానికి అనుమతి తప్పనిసరి ఐజ ఎస్సై శ్రీనివాసరావు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలో మిలాద్- ఉన్- నబీ పండగ సందర్భంగా మరియు గణేష్ ఉత్సవాల మండపం ఏర్పాటు చేసుకునే ఉత్సవ కమిటీలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అయిజ మండలం ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ గణేష్ ఉత్సవ మండపం ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు అనుమతి పొందాలన్నారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా నిమజ్జనంలో విద్యుత్ మరియు ఇతర ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డీజే సౌండ్ సిస్టంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని స్వామివారి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అత్యవసరాల్లో అయిజ మండలం ఎస్సై శ్రీనివాసరావు ఏదైనా సమాచారం కొరకు మొబైల్ నెంబర్ కు 87126 70289 ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని నిర్వాహకులు అన్నారు. మండపం ఆన్లైన్ పోర్టల్ లో సంబంధిత వివరాలు పూర్తిచేసి అనుమతి పొందాలని తెలిపారు.

## మట్టి విగ్రహాలు వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భారత్ కుమార్



**మద్దూర్ మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భారత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాల వల్ల జలమార్గాలు, చెరువులు, వాగులు, నదులు తీవ్రంగా కలుషితం అవుతున్నాయి అని అన్నారు. ఆ రసాయనాల ప్రభావం వల్ల చేపలతో పాటు నీటి జీవ వ్యవస్థ మొత్తం నాశనం అవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి విగ్రహాల వినియోగం తప్పనిసరి అని పేర్కొన్నారు. విగ్రహాల రూపకల్పనలోనూ, వాటి వినియోగంలోనూ స్థానిక కూలీలు, శిల్పులు, మట్టి కార్మికులు ఆధారపడతారని, మట్టి విగ్రహాలు వాడటం వల్ల వారికి ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో యువతను పర్యావరణ పరిరక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటా మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని ఆయన పిలుపునిచ్చారు.

## తోల్ల రమేష్ యాదవ్ 5వ వర్ధంతి: రాయిచేడు గ్రామంలో నివాళులు, ఉచిత వైద్య శిబిరం




**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు తొల్ల రమేష్ యాదవ్ 5వ వర్ధంతి సందర్భంగా, వారి స్వగ్రామం రాయిచేడు గ్రామంలో పుష్పగుచ్ఛాలు అర్పించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. అనంతరం అచ్చంపేటలోని వివేక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, ఉప్పునుంతల మాజీ సర్పంచ్ సరితా రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ సాగర్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు వెల్టూరి రెన్నయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెడమోని భాస్కర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనందు, యువ నాయకులు మండలి శివ, గోడుగు నవీన్ యాదవ్, కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం గుంపల్లి గ్రామం నుంచి ఇతర పార్టీలకు చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకీ పెరుగుతోంది. సోమవారం, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు, మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలకులి ఆకర్షితులై ఈ చేరికలు జరిగాయి. గతంలో ఏ పార్టీ ఇవ్వని విధంగా, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కష్టాలను అర్థం చేసుకుని అనేక హామీలను నెరవేరుస్తోందని ఈ సందర్భంగా కొత్తగా చేరిన నాయకులు అన్నారు. అచ్చంపేట ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను ఎంతగానో ఆదరిస్తున్నారని, ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు వెళ్తుందన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమిని పరిరక్షించాలి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్తల శంతన్




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి పరిషత్ అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమిని పరిరక్షించాలని సోమవారం జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టరేట్ ఆఫీస్ లో ప్రజావాణిలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్తాల శంతన్ అడిషనల్ కలెక్టర్ అమరేందర్కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శంతన్ మాట్లాడుతూ కళాశాల స్థలాన్ని పరిశీలించి అక్రమార్కులపై చర్యలు తీసుకుని కళాశాలకు స్థలాన్ని కళాశాలకు అప్పగించాలని కోరారు. లేనియెడల ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారు బాబు, ప్రసాద్, రమేష్,ఎబివిపి నాయకులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ కాంసెన్సీ ఇన్చార్జిగా నియామకం

**రాజోలి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ కాంసెన్సీ రాజోలి మండల తుమ్మిళ్ళ గ్రామానికి చెందిన యం బాలరాజు గారికి ఆర్టీఐ మరియు హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ యండీ నిషాక్ అలంపూర్ కాంసెన్సీ ఇన్చార్జిగా యం బాలరాజుకి సభ్యత్వం బలపరచడంతో.... %=×% మరియు హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి నియామక ఉత్తర్వులను ఐడి కార్డు రూపంలో ఈ రోజు జారీ చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలుతో శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ అధ్యక్షులు మరియు జిల్లా చైర్మన్ యండీ నిషాక్ ఇరువురు మాట్లాడుతూ జిల్లా,నియోజకవర్గ మండల మరియు గ్రామ స్థాయిలో ఉండే ప్రతి ఒక్కరి %=×% మరియు హ్యూమన్ రైట్స్ సభ్యులతో ఐకమత్యంతో మానవ హక్కులు మరియు ఆర్టీఐ చట్టం గురించి గ్రామాల్లో మండలాల్లో నియోజకవర్గాలలో అవగాహన కల్పిస్తూ యువతకు, మహిళలకు ఏదైనా సమస్య వస్తే అండగా ఉంటూ అలాగే ప్రజలను హ్యూమన్ రైట్స్ చట్టం గురించి చైతన్య పరుస్తూ ఉత్తమ సేవలు అందించాలని ఈ శుభ సందర్భంలో తెలియజేస్తూ కోరడం జరిగింది.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ. టి.శ్రీనివాసరావు.




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** విద్యాసంస్థల్లో ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ.టి. శ్రీనివాసరావు హెచ్చరించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయిన తరుణంలో జిల్లాలో ర్యాగింగ్ నియంత్రణపై జిల్లా ఎస్పీ ఓ ప్రకటన చేస్తూ విద్య సంస్థల యాజమాన్యం కు పలు సూచనలు చేశారు.విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది ప్రొహిబిషన్ అఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని, ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ, విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒక విద్యార్థిని ఇంకో విద్యార్థి ఎవరైనా అవహేళన చేసిన, అవమానంగా మాట్లాడిన, ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670306 సమాచారం అందించాలని అన్నారు. ఈ విధంగా సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థి అభ్యర్థన సామర్థ్యాలను పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ రవీందర్ బాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రేవులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాలకు రాని విద్యార్థులు ఎవరైనా ఉంటే వారి తల్లిదండ్రులకు తెలియపరచి ఆ పిల్లలు పాఠశాలకు వచ్చేటట్లు చేయాలని మరియు ఎఫ్ఆర్ఎస్, ఎఫ్ఎ 1 మార్కులు, నోట్ బుక్స్ , వర్క్ బుక్స్, యూనిఫామ్స్ మొదలగు ఆన్లైన్ పనులన్నీ కంప్లీట్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి విద్యార్థులకు అర్థమయ్యేటట్లు బోధించాలని టిఎల్ఎం మరియు ఐఎఫ్పి బోర్డును ఉపయోగించి విద్యార్థులకు బోధించాలని సూచి%శీ%చడమైనది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం రుచికరంగా భోజనాన్ని చేయాలని వంట వారికి ఆదేశించడం అయినది. ప్రాథమిక పాఠశాల ఎనుము లోనిపల్లి ని సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం మరియు గణితంలోని చతుర్విధ ప్రక్రియలు వచ్చేటట్లు చేయాలని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించడం అయినది.

## ప్రజావాణికి 40 ఫిర్యాదులు.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదు లకుప్రాధాన్యతనిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావా ణి సమావేశ మందిరం లో,జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 దరఖా స్తులు ఫిర్యాదులు అందా యి. జిల్లాలోని వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలు సమ ర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటిక ప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాల ని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత: ధన్వాడ ఎస్సై రాజశేఖర్



సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో కొండాపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాల చౌరస్తా దగ్గర టి ఎస్ 12 యు సి 4986 నెంబర్ గల టిప్పర్ అడ్డు రాగా ధన్వాడ పోలీస్ సిబ్బంది పి సి తిరుమలేష్ గౌడ్ మరియు హోమ్ గార్డ్ తిరుపతిరెడ్డి అట్టి టిప్పర్ ని ఆపి తనిఖీ చేయగా ఇసుకతో నింపబడి ఉన్న కారణంగా అట్టి టిప్పర్ డ్రైవర్ ను ఇసుకను తరలించడానికి ఏమైనా ప్రభుత్వ అనుమతి పత్రాలు ఉన్నాయా అని అడగగా, అతని దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేవు అని తెలిపినాడు ఇట్టి ఇసుకను కోయిలకొండ వాగు నుంచి అక్రమంగా నింపుకొని ఎక్కువ ధరకు ధన్వాడ మండల పరిధిలో అమ్ముటకు వచ్చినాను అని తెలిపినాడు. కావున డ్రైవర్ ను మరియు ఇసుక టిప్పర్ ను ధన్వాడ పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవర్ పసుల నారాయణ తండ్రి చెన్నప్ప, ఓనర్ ప్రభాకర్ తండ్రి తిరుమలయ్య ల పై కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ధన్వాడ మండల పరిధిలో పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతదని ఎస్ఐ హెచ్చరించారు.

### ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి :
### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. బేకరి లో శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు సర్టిఫికెట్‌లు ప్రదానం చేసిన కలెక్టర్ ఈ సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం,హాస్పిటల్ మేనేజ్మెంట్ ద్వారా స్వయం సహాయక మహిళలు బేకరి లో నాలుగు రోజులు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లను కలెక్టర్ అంద చేశారు.ఈ శిక్షణ లో బేకరి వస్తువులు బిస్కెట్ లు,కేకులు తదితర 16 రకాల వాటిలో శిక్షణ పొందారు.ఈ సందర్భంగా వారు తయారు చేసిన కేక్‌ను కలెక్టర్‌కట్‌చేసి అధికారులకు అందించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్న షాపులు,వ్యాపారాలు చేసే వారు బేకరి తయారీ లో పొందిన శిక్షణ తమకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చేయూత పెన్షన్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు ఫేషియల్ రికగ్నిషన్ అప్ ద్వారా పంపిణీ చేస్తున్నారు.ఫోన్ ద్వారా అప్ లో క్యాప్చర్ చేసేందుకు ప్రభుత్వం ద్వారా సమకూర్చిన శాంసంగ్ మొబైల్ ఫోన్ లు 167,ఫింగర్ క్యాప్చర్ మంత్ర డివైస్ లు కలెక్టర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లకు అంద చేశారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్ పి సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి. ఓ నవీన్,నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,అదనపు పి.డి.శారద,డి.పి.ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

# సానుభూతి కోసం బిఆర్ఎస్ నాయకుల ధర్నాలు

### - బిజెపి బిఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మి రైతులు ఆగం కావద్దు
### - మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినా ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్,బిజెపి ల, యూరియా కొరత విషయంలో ప్రజలు గమనిస్తున్నారనీ,రైతులు ఇక్కడ ఇబ్బంది పడుతుంటే బిజెపి బడా నాయకులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద అక్కసుతోనే కేంద్రం యూరియా ఇవ్వడం లేదని అన్నారు. బిజెపి బి ఆర్ ఎస్ లోపాయికరి ఒప్పందంతోనే రాష్ట్రానికి యూరియా రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కట్టడి చేయాలని రెండు పార్టీలు కుట్ర పన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోసం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు కేంద్రాన్ని అడిగారు. సింగిల్ విండో కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ధర్నాలో మీరు తప్పితే ,మీ పక్కన ఒక్క రైతు కూడా లేరని ధ్వజమెత్తారు. రైతుల పక్షపాతి ప్రభుత్వం మాది రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతుల సుభిక్షంగా ఉంటే బిజెపి,బిఆర్ఎస్ వాళ్ళ కండ్లు మండుతున్నాయని అన్నారు. దేవరకద్ర నియోజక వర్గంలో ప్రజల పక్షపాతి,రైతు బిడ్డా అయినా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నిరంతరం రైతులకోసం శ్రమిస్తూ ఉంతాడనీ అన్నారు. కేంద్రాన్ని నిలదీసి ప్రజలకు అండగా ఉండాల్సిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపికి మద్దతు పలికి కుట్రలు చెయ్యడం సిగ్గుచేటు. బిజెపి, బీఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మి రైతులు ఆగం కావద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బ తీసేందుకు బిఆర్ఎస్ బిజెపి కుట్రలు పన్నుతున్నాయని అన్నారు. యూరియా కేటాయింపులు కేంద్ర రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని వారు ఆరోపించారు. తెలంగాణలో వర్షాలు పడి రైతులు సంతోషం గా ఉంటే ఓర్చుకొలేని వాళ్ళు బి ఆర్ఎస్ నాయకులు తెలంగాణకు మీరు పెట్టే శాపనార్థాలు మాకు వరాలుగా ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి తెలంగాణలో అత్యధికంగా వర్షాలు పడుతున్నాయనీ అన్నారు. వైయస్సార్ కాలం నుంచి రైతులను సంతోషంగా ఉంచాలని ఈనాటి వరకు అనేక విప్లవాత్మకమైనటువంటి మార్పులకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఆనాటి ఇందిరమ్మ కాలం నుంచి కూడా దేశవ్యాప్తంగా అనేకరం మార్పులు తీసుకొచ్చి ప్రాజెక్టులు కట్టినటువంటి చరిత్ర, పంటలు పండించినటువంటి చరిత్ర, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది. కానీ ఈరోజు బిజెపి,బిఆర్ఎస్ కూడా రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక తెలంగాణ రాష్ట్రానికి రావాల్సినటువంటి నిధుల విషయంలో గానీ, యూరియా విషయంలో గానీ,రానీయకుండా చేస్తూ రైతులు బాధపడుతుంటే ఈ పార్టీలు అల్పసంతోషాన్ని పొందుతున్నారని అన్నారు. యూరియ అనేది ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం, ఏ ప్రభుత్వం ఉన్నా కేంద్రంలో వారి నుంచి మనకు వస్తా ఉంటా దనీ.వాళ్ళు ఇచ్చే వాళ్ళు ఇవ్వకుండా వాస్తవాలు మాట్లాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఏకకాలంలో 9 రోజులలో 9000 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా వేసి ఇవాళ రైతులను సంతోషంగా ఉంచి రైతులు వ్యవసాయానికి పెట్టుబడి పెట్టుకునే కరెక్ట్ ముందు రోజుకే మేము డబ్బులు అందజేయడం జరిగిందన్నారు. కాబట్టి మన రాష్ట్ర నాయకత్వం గానీ, మన ప్రభుత్వం గానీ, ఎప్పుడు కూడా రైతుల పక్షాన ఉంటుందనీ, తప్ప రైతుకు వ్యతిరేకంగా చేయదనీ, యూరియా అనేది మన చేతుల్లో లేకపోవడంతో ఈ కొరతను మనం చూస్తా ఉన్నామనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని పోనీ అబండాలు వేస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, మాజీ జెడ్పిటిసి పి జె బాబు, శేఖర్ రెడ్డి, బోయెజ్, కృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, సుభాష్, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు గుంతలు, వీధిలైట్లు లేక గ్రామం చీకటిలో సమస్యలపై కలెక్టర్‌కు వినతి



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు స్థానిక నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామ రహదారులు గుంతల మయంగా మారాయని వారు వివరించారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వినాయక చవితి ఊరేగింపుకు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ఉండటం వల్ల అసౌకర్యం తలెత్తుతుందని తెలిపారు. అలాగే, గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై వీధి లైట్లు లేకపోవడంతో రాత్రివేళ గ్రామం అంధకారంలో మునిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై అధికారులు పలు సమావేశాలలో సమాచారం ఇచ్చినా, నిధుల కొరత కారణంగా చర్యలు తీసుకోలేకపోతున్నారని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ రాజ్ ఏఈ అంచనా ప్రకారం, ప్రస్తుత మరమ్మతులకు రూ.5 లక్షలతో పనులు పూర్తవుతాయని సూచించారని, వెంటనే ఈ నిధులను మంజూరు చేయాలని గ్రామ నాయకులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పందిస్తూ అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, అరవింద్ కుమార్, మాజీ ఎంపీటీసీ హనుమంతు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యగ్నేశ్వర్ రెడ్డి, భరత్ అడ్వకేట్, కొండన్ గోపాల్ ,కొక్కు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పాయి పల్లిలో బోనమెత్తిన మహిళలు

### - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన
### - పోతురాజు కళాకారుల విన్యాసాలు



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామ దేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని అప్పాయి పల్లి గ్రామంలో బోనమెత్తిన మహిళలు సోమవారం పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి బోనాల పండగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బంధుమిత్రులు తరలి రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామంలో మహిళలు ఇంటికో బోనం తీశారు. మహిళలు, యువతులు అందంగా అలంకరించిన బోనాల కుండలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జమటిక నాధులు,డప్పు చప్పుళ్ల మధ్య, పోతురాజుల విన్యాసాలు నడుమ శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శించిన ఆటపాటలు, సాంప్రదాయ నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు, బాలికలు, యువకుల కోలాటాలు, భక్తి గీతాల మధ్య ప్రధాన వీధుల గుండా సాగిన బోనాల ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని భక్తులు పోచమ్మ అమ్మవారిని వేడుకుంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ ద్వారా వేరే ప్రాంతం నుండి ఈ వేడుకల కోసం ప్రత్యేకంగా వచ్చిన పోతురాజు వేషధారణలో కళాకారులు ప్రదర్శించిన విన్యాసాలు బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిర్వాహకులు సీఐ నాగరాజు, ఎస్సై వెంకటేష్ గౌడులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మాజీ ఎంపీపీ మంజుల వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలనుశాంతియుతంగా జరుపుకోవాలి : సీఐ శివశంకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పండుగలను కుల మతాలకు అతీతంగా శాంతియుతంగాజరుపుకోవాలని నారాయణపేట సిఐ శివశంకర్ సూచించారు. జిల్లా యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబి పండుగలసందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో హిందూ ముస్లిం మత పెద్దలు అధికారులతో శాంతి సమావేశం నిర్వహించి ప్రజలంతా ఉత్సవాలు శాంతియుతంగా, పరస్పర గౌరవంతో తమ పండుగలు జరుపుకోవాలని నారాయ ణపేట సీఐ శివశంకర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మార్వో, హిందూ ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
## జిల్లా ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవా రం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 పిర్యాదులను అందుకున్నారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరి ష్కరించాలని అధికారు లకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యా దు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధిం చిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

## బిపి మండల్ సేవలు మారువలేనివి



**కోస్గి మేజర్‌న్యూస్:** బిపి మండల్ సేవలు మారువలేనివని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. సోమవారం బీపీ మండల్ 107వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు.ఈసందర్బంగా జాతీయ యాదవ హక్కులపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పలి వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గుర్రం హనుమంతు యాదవ్ మాట్లాడుతూ బీపీ మండల్ చేసిన సేవలకు గుర్తుగా ఆయనకు సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించినట్లు వారు తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గొల్ల నరసింహులు యాదవ్, ఎర్ర వెంకటయ్య యాదవ్, రాములు యాదవ్, కురువ వెంకట యాదవ్, గోపాల్ ,శెట్టి నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట సన్నాక సభను విజయవంతం చెయ్యండి.
## ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెల్లేపాటి రాజమౌళి.

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** వృద్ధులు, వితంతువులు, వికలాంగుల సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు చెల్లెపాటి రాజమౌళి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ సామాజిక ఉద్యమ పరివర్తకుడు మందా కృష్ణ మాదిగ ఆవిర్భావంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం హైదరాబాదులో జరగబోయే



భారీ బహిరంగ సభకు ఇది ముందస్తు భాగం. రేపు అచ్చంపేట పట్టణంలోని పటేల్ గార్డెన్‌లో సన్నాక సభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పెద్దకొత్తపల్లి మండలంలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెస్ఎఫ్, వికలాంగుల సంఘం నాయకులు, వితంతు సంఘాల ప్రతినిధులు, అభిమానులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పండుగలనుశాంతియుతంగా జరుపుకోవాలి
## ఎస్సై: రాజు ఆర్ ఐ బాలరాజు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ల ఆదేశాల మేరకు పండుగలను కుల మతాలకు అతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై పి రాజు ,ఆర్ ఐ బాలరాజు డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ లు సూచించారు.రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబి పండుగల సందర్భంగా మండల కేంద్రంలోని ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజలంతా ఉత్సవాలు శాంతియుతంగా, పరస్పర గౌరవంతో తమ పండుగలు జరుపుకోవాలన్నారు. ఇట్టి సమావేశంలో మండల రెవెన్యూ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను కళాశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. 2025 26 మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఆహ్వానం పలుకుతూ కళాశాల గురించి వివరిస్తూ కళాశాల అందిస్తున్న సదుపాయాలను అధ్యాపక బృందం పనితీరును కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్, అధ్యాపకులు హరిచంద్ర, తిరుపతి, నర్సోజి, జాంగీర్, రమేష్ గౌడ్, మహేష్, బాలరాజ్, లింగప్ప, లక్ష్మి కాంత్ రెడ్డి, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర పార్క్ సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపిన బీసీ జాగృతి నాయకులు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** బీసీ దళపతి ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యం లో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర చేపట్టిన సత్యాగ్రహ దీక్షలో బీసీ జాగృతి నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య



పాల్గొని మాట్లాడుతూ 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ ఇస్తాం అని ఎన్నికల ప్రచారం లో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చినా మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలి అని అన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలను రిజర్వేషన్ పెంచిన తర్వాతనే పెట్టాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ ,దామరగిద్ద మండల అధ్యక్షులు గజలప్ప,,మద్దూరు మండల అధ్యక్షులు వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ లో సోమవారం ప్రారంభమైన ఏఐయూకెఎస్ రాష్ట్ర మహాసభలకు ఊట్కూరు మండలంలోని పులిమామిడి,



బిజ్వార్, అవుసలోనిపల్లి, పెద్దపొర్ల, చిన్నపొర్ల, ఎడవెల్లి, పగిడిమారి, అమీన్పూర్, పెద్దజట్రం, కొత్తపల్లి గ్రామాల రైతులు, కూలీలు భారీగా వాహనాలపై తరలి వెళ్లారు. రాష్ట్ర ప్రథమ మహాసభల తొలి రోజున నిర్వహించిన రైతు ర్యాలీ, బహిరంగ సభల్లో విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి. వెంకట్ రెడ్డి, ఏఐపికేఎమ్ఎస్ జిల్లా అధ్యక్షుడు సలీమ్, ఎలుకోటి చెన్నప్ప, సహాయ కార్యదర్శి కె. మల్లేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు, పిఒడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద, శ్రీ అంజప్ప, చిన్న బాలు, ఓబ్లపూర్ హన్మంతు తదితర నాయకులు రైతాంగ సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి
## అచ్చంపేట సిఐ నాగరాజు



**లింగాల,మేజర్‌న్యూస్:** గణేష్ ఉత్సవాలలో ఎలాంటి ఆవంచనయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అచ్చంపేట సీఐ నాగరాజు సూచించారు. సోమవారం లింగాల పోలీస్ స్టేషన్ ఆవరణంలో వినాయక చవితి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటుచేసే ప్రతిఒక్కరూ పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ గౌడ్, ఏఎస్ఐ, ఈకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, ఇందిరమ్మ, పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాల గణేష్ విగ్రహ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వానరం పై ప్రతాపం చూపిన శునకాలు - గాయాలతో కోతి మృతి

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడో ఒకచోట కుక్కల దాడులు జరుగుతూనే ఉన్నా, ఈసారి వాటి బారిన చెట్లపై ఉండే వానరాలు కూడా పడ్డాయి. సోమవారం ఉదయం 8 గంటల సమయంలో మండల కేంద్రంలోని హై స్కూల్ చౌరస్తా దగ్గరలో ఒక కోతిపై ఆరు కుక్కలు( శునకాలు) దాడి



చేశాయి. కుక్కల గుంపు చుట్టుముట్టి తీవ్రంగా గాయపరచడంతో ఆ కోతి అక్కడికక్కడే మృతి చెందింది. అటుగా వెళ్తున్న కొందరు వ్యక్తులు కుక్కలను తరిమేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఇటీవల చిన్నారులు, గొర్రెల మందలు కుక్కల దాడిలో బలి కాగా, ఇప్పుడు చెట్లపై నివసించే వానరాలు కూడా సురక్షితం కాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలను అధికారులు వెంటనే ఇతర ప్రాంతాలకు తరలించాలని వారు డిమాండ్ చేశారు. కుక్కల దాడిలో మృతిచెందిన వానరానికి విశ్వహిందూ పరిషత్ నాయకులు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. క్రీడా ప్రాంగణ ఆవరణలో జేసీబీతో గుంత త్రవ్వి అంత్యక్రియలు పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీ కార్యదర్శి అనిల్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, అడ్వకేట్ భరత్, లైబ్రరీ భరత్, సురం ప్రకాష్, నరేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజోలి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన 108 జిల్లా అధికారి డి రత్నమయ్య.



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా 108 అధికారి డి. రత్నమయ్య ఈరోజు రాజోలి మరియు వడ్డేపల్లికి సంయుక్తంగా ఉన్న 108 అంబులెన్స్ లోని రికార్డులు పరిశీలించి, ఆక్సిజన్, మెడికల్ ఏక్విప్మెంట్ మరియు మెడిసిన్స్ పరిశీలించారు. ప్రజలు అత్యవసర సమయంలో హాస్పిటల్ కివెళ్లడానికి 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాజోలి ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ మధు బాబు మాట్లాడుతూ, ప్రజలందరూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని అనారోగ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా వుండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 102 మరియు 108 కాల్ చేసి అంబులెన్సు సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరారు. 108 కి కాల్ చేసిన వెంటనే సిబ్బంది బయలుదేరి 10 నుంచి 15 నిమిషాలలో సేవలందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేసారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన పాఠశాల సహాయకుడు ఎం.ఎన్.విజయ్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉపాధ్యక్షుడు పాఠశాల సహాయ అధికారి ఎం.ఎన్.విజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు, పాఠశాలల్లో విద్యాబోధన,కనీస వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు అందించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రత,ఆహ్లాదకరమైన వాతావరణం, చిత్రీకరణ, మౌలిక సదుపాయాలతో ప్రవేటు పాఠశాలను తలపించేలా తీర్చిదిద్దారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రేవతి ని అభినందించి విద్యార్థులతో కలిసి పాఠశాల సహాయకుడు సన్మానించారు.

## మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం.

### ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ఏర్పాటు చేయాలి..



**కోస్గి మేజర్‌న్యూస్:** వినాయకచవితి వేడుకలలో మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి విద్యార్థుకు సూచించారు. సోమవారం కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి గణపతుల తయారీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషపూరిత రసాయన పదార్థాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులో, కుంటల్లో నిమజ్జనం చేయడంవల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందని అన్నారు. హానికర పిఓపి, జిప్సం,గంధకం, మెగ్నీషియం, సీసం, వంటి పదార్థాలతో నీరు కలుషితమై జలచరాల మనుగడకు ముప్పు కల్గిస్తాయని అన్నారు. పర్యావరణహితంగా మెలుగుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించి వేడుకలు జరుపుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సులభంగా మట్టి గణపతి తయారు చేసే విధానాన్ని ఎర్త్ క్లబ్ సమన్వయ కర్త వార్ల మల్లేశం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. భారీ గణపతులను చెరువుల్లో కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల పూడిక పెరిగిపోతుందని అన్నారు. జలచరాలకు నీటిపై ఆధారపడి జీవించే జీవులకు హాని జరుగుతుందని అన్నారు. వినాయక చవితి వేడుకలను పర్యావహితంగా జరుపుకుంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిద్రాములు త్రిగుణ భీమయ్య, సంతోష్, మల్లయ్య, అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కంసాన్పల్లి రైతులకు పట్టాలు ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి : గోపాల్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామ రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సోమవారం రోజు ప్రాజావాణి సందర్భంగా రైతులతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. కంసాన్పల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 229 లో గల 1024ఎకరాల భూమిలో 400కుటుంబాలు దాదాపుగా 100 సంవత్సరాల పైబడి సాగు చేసుకుంటున్నటువంటి భూములకు అనేక సంవత్సరాలుగా పట్టాలు ఇవ్వాలని అధికారుల చుట్టూ తిరిగిన ప్రభుత్వానికి, మొరపెట్టుకున్న కనికరం కలగలేదనిఅన్నారు.ఈ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అన్నారు.రైతులకు పట్టాపాసుపుస్థకాలు లేని కారణంగా బ్యాంకు రుణాలు, బీమా ఇన్సూరెన్స్ ఏవి వర్తించడం లేదని అన్నారు. వెంటనే రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు . అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సానుకూలంగా స్పందిస్తూ భూమి వివరాలు సేకరించి న్యాయం చేస్తామని హామీనిచ్చినట్లు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో భూసాధన కమిటి అధ్యక్షులు భాస్కర్,గోవింద్, మల్లేష్, కిష్టప్ప,పకీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : జిల్లా బిజెపి నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామం నుండి అయిజ వరకు రోడ్ల గుంతలు, ప్రజల కష్టాలు ఉన్నాయి పట్టించుకునే నాథుడు లేడు అంటూ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పర్యవేక్షణలో, మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్ర రెడ్డి సూచనలతో, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మార్గదర్శకత్వంలో, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మేము ముందడుగు వేసాం అన్నారు జిల్లా బిజెపి నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల నుండి అయిజ వరకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ఎక్కువ గుంతలు ఏర్పడి, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్ పిల్లలు, రైతులు, బస్సు ప్రయాణికులు ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో ఈ గుంతలు కారణంగా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటినీ కి పరిష్కారం గా మా బిజెపి పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్యం %–% బిజెపి సేవా కార్యక్రమం అంటూ బిజెపి నాయకత్వంలో మేము ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటాం అని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం కోసం ఎదురుచూడం, సేవే మా ధర్మం, ప్రజలే మా బలం. ప్రజలకు ఇన్ని సమస్యలు ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. రోడ్డు మరమ్మతులు చేయడానికి నిధులు కేటాయించలేదు. ప్రజల సమస్యలను చిన్నచూపు చూస్తోంది. ప్రజల భద్రత, సౌకర్యం దృష్ట్యా మేమే ముందుకు వచ్చి, మా సొంత ఖర్చులతో డోజర్ ద్వారా రోడ్డు గుంతలను సరిచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వెంకటేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు ముదిరాజ్ శంకర్, స్థానిక కార్యకర్తలు, యువత, గ్రామస్తులు సమిష్టిగా పనిచేశారు.

# ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టండి

**- ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**




**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల పేరుతో విచ్చలవిడిగా దోపిడి చేస్తున్నారని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ సామాన్యుడి ఆదాయంలో 40 శాతం పిల్లల చదువులకే ఖర్చు చెయ్యాల్సి వస్తుందని ఫీజుల నియంత్రణ జీవో అమలు ఎక్కడ? విద్యా హక్కు చట్టానికి తూట్లు వేస్తున్నారు. జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలు అధికారులు కళ్ళుమూసుకుని పర్మిషన్స్ ఇస్తున్నారా ఏంటో మరీ, ఫీజులను అడ్డగోలుగా పెంచేస్తున్న, విద్యాధికారులు పాటించుకోవడం లేదు, విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారం రోజురోజుకు అధికమవుతుంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం జీవో 91 జారీ చేసి ఏళ్ళు గడుస్తున్న జిల్లాలో నియంత్రణ కొరబడింది. రోజు కూలీ నుంచి ఉన్నత ఉద్యోగుల దాకా తమ పిల్లలను పేరున్న ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలని తపనపడడం సహజం. తల్లిదండ్రుల ఆరాటాన్ని యజమాన్యాలు సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. గడిచిన ఐదేళ్ల లో ఫీజుల మోత నాలుగు రెట్లు పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఫీజులను 20 నుంచి 30% పెంచారు. జిల్లాలోని ప్రైవేటు బడుల్లో సుమారు 40000 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఫీజులు నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 91 అమలు కావడం లేదు. దీని ప్రకారం రెండు కేటగిరిలో గ్రామీణ పట్టణ ప్రాంతాలను వేరు చేస్తూ 8000 మరియు 12000 ఫీజులు నిర్వహించారు. కానీ ఈ ఫీజులను జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లను జిల్లాలోని ఏ ఒక్క ప్రైవేటు పాఠశాల కేటాయించడం లేదు. ఎక్కడ లాటరీ పద్ధతిలో ప్రవేశాలు జరగడం లేదు ప్రైవేటు కార్పొరేట్ స్థాయి పాఠశాలలు బహిరంగంగానే అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్నాయి. ఇది నిబంధనలకు విరుద్ధమే. అయినా అడిగే వారు లేరు. పాఠశాల అభివృద్ధి సిబ్బంది సంక్షేమం క్రీడలు పరీక్ష ఫీజు సాంస్కృతి కార్యక్రమాల పేరిట యాజమాన్యాలు ఇష్టరాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. జిల్లా ఏర్పడిన నాటి నుంచి ఇంతవరకు అధికారుల ఆధీనంలోని కమిటీ కూర్చొని చర్చించకపోవడం గమనార్హం ఇక పాఠశాల స్థాయిని బట్టి విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేస్తున్నారు ప్రాధాన్యత తక్కువ ఉన్న పాఠశాలల్లో ఎల్కేజీకి 10000, ఓ మోస్తారు పాఠశాలలో 15000, డిమాండ్ అధికంగా ఉన్న పాఠశాలలో 40000 వేల పైన వసూలు చేస్తున్నారు. దీనికి తోడు యూనిఫామ్ దుస్తులు పుస్తకాలు షూ టైప్ బెల్ట్ లను ను ఆయా పాఠశాలల సమీపంలో అనుబంధంగా ఏర్పాటు చేసిన దుకాణాల్లో విక్రయిస్తున్నారు పాఠశాల పేరుతో ముద్రించినవి కాడంతో తల్లిదండ్రులు అధిక ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. కొన్ని పాఠశాలలో ఫీజుల వివరాలు ఉదాహరణకు ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఎల్కేజీ కి 40000 7%ష్ట్ర% క్లాస్ కి 70000. అలంపూర్ మాంటిస్వరి స్కూల్లో ఒకటవ తరగతికి 1,20,000 పదవ తరగతికి 1,45,000. అలంపూర్ చౌరస్తా లోని స్కూల్లో ఎల్కేజీకి 24200 టెన్త్ క్లాస్ కి 41000. ఐజ శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో నర్సరీ 14000 టెన్త్ క్లాస్ కి 35000. ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్లో ఒకటో తరగతికి 70,000 టెన్త్ క్లాస్ కి 1,05000. ఐజ న్యూ గీతాంజలి హై స్కూల్ లో నర్సరీ 10000 టెన్త్ క్లాస్ కి 28,000, ఇంకా జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నది. కావున తక్షణమే ఫీజులను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, నరసింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెరువుకి రెండు వైపుల మెయిన్ గేట్ల నిర్మాణం వద్దు.

**- ప్రజావాణిలో వనపర్తి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు.**



**వనపర్తి, మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణ మున్సిపల్ అధికారులు నల్లచెరువుపై వాహనాల రాకపోకలు జరగకుండా రెండు వైపుల రోడ్డుకు అడ్డంగా గేట్ల నిర్మాణం చెయ్యడానికి టెండర్లను పిలిచి, పనిని ప్రారంభించారని ఈ మెయిన్ గేట్లు లేకుంటేనే ట్యాంక్ బండ్ ఎంతో శోభాయమానంగా ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటీ శ్రీధర్ కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి కి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు ట్యాంక్ బండ్ కట్టను వెడల్పు చేసి, సుందరీకరణ చేసి, భారీ వాహనాలు వెళ్ళడానికి సిసి డబల్ రోడ్డుని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాయంలో నిర్మించారని దీనితో వనపర్తి పట్టణంలోని భారి ట్రాఫిక్ రద్దీ రిత్యా గోపాల్పేట్ – ఘణపురం వెళ్ళే రోడ్డుకు బైపాస్ లో వెళ్ళడానికి రోడ్డును డిజైన్ చేసి గత ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి రోడ్ పై భారి వాహనాలు వెళ్ళరాదంటూ నల్ల చెరువు 'ట్యాంకుబండ్ రోడ్డుకు అడ్డంగా గేట్లు ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి మరమత్తుకు భూమి పూజ చేశారు. ఇందువల్ల వనపర్తి పట్టణంలో నల్ల చెరువుపై దారికి అడ్డంగా నిర్మించతలపెట్టిన గేట్ల నిర్మాణం జరగకుండా చూసి, చర్యలను రద్దు చేసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ ను కోరారు. వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు నాగన్న యాదవ్, కంచె రవి,ఉంగ్లం తిరుమల్, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, జానంపేట శీను, తోట శీను, లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

## కాంసానిపల్లిలో సీసీ కెమెరాలు ధ్వంసం - దుండగులపై చర్యలు కోరుతున్న గ్రామస్థులు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** కాంసానిపల్లిలో దాతల సహకారంతో గ్రామ భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. అక్రమ రవాణాలు, చీకటి వ్యాపారాలకు పాల్పడేవారే ఈ ఘటన వెనుక ఉన్నారని గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట%-%కల్వకుర్తి%-%హైదరాబాద్ రహదారిపై అధికంగా వాహన రాకపోకలు జరిగే ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరమని గ్రామస్థులు తెలిపారు. కెమెరాలను ధ్వంసం చేయడం, వాటి యాంగిళ్లను మార్చడం వల్ల రోడ్డు పక్క ఇళ్లవారు భయాందోళనకు గురవుతున్నారు. దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు స్థానిక పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణిలో 10 ఫిర్యాదులు వనపర్తి డిఎస్పీ: వెంకటేశ్వరావు



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా సోమవారం రోజు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోమవారం రోజు ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదులు 5, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 2,భార్యభర్తల ఫిర్యాదులు 3, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## మెడిటేషన్ పై విద్యార్థినీలకు అవగాహన



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వనపర్తి నందు హెల్ప్ ప్రోగ్రాంలో భాగంగా హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు చెందిన ట్రైనర్ పాండు పాల్గొని విద్యార్థినీలకు ధ్యాన సాధన చేసే మెళుకువలు నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి ఆనంద్ మాట్లాడుతూ మెడిటేషన్ చేయడం ద్వారా విద్యార్థినిలు ఒత్తిడి దూరం చేసుకోవచ్చునని మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపరుచుకోవడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ టి. యాదగిరి సీనియర్ లెక్చరర్ రాజీ, కవిత, కె రాములు నాయక్, రమేష్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆర్, కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షలో పెద్దయ్య యాదవ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బీసీ నేత ఆర్, కృష్ణయ్య చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ హాజరై పూలమాల వేసి శాలువాతో సన్మానించి సంఘీభావం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే కేటాయించాలన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాన్చుడు ధోరణి విడనాడి బీసీలకు శాశ్వతమైన రిజర్వేషన్లు కల్పించాలని పెద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

# వనపర్తి పెద్దమందడి బీటీ డబల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి :

### - బిజెపి నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి,బి శ్రీశైలం



పెద్దమందడి మేజర్ న్యూస్ : సోమవారం రోజు పెద్దమందడి మండల బిజెపి అధ్యక్షులు ముప్పూరి చెన్నయ్య అధ్యక్షతన వనపర్తి నుండి పెద్దమందడి బీటీ డబుల్ రోడ్డు పనులు మరియు మండలంలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని బస్టాండు నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ధర్నా నిర్వహించడం అనంతరం తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ముఖ్యఅతిథి స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ వనపర్తి శాసనసభ్యులు మేఘ రెడ్డి సొంత మండలం పెద్దమందడికి వనపర్తి నుండి బిటి డబుల్ రోడ్డు పనులకు 40 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని ముఖ్యమంత్రి పర్యటనలో శిలాఫలకాలు వేయించి నేటికీ సంవత్సరం కావస్తున్న పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదని రాజనగరం దేవాలయం నుండి పెద్దమందడి వరకు వెళ్లే రోడ్డు గుంతలమయంతో ఆటోలు ద్విచక్ర వాహన దారులు మరియు బస్సు ప్రయాణానికి నరకయాతన అనుభవిస్తున్నారని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రారంభ చేసిన పనులకే దిక్కు లేదని గర్భిణీ స్త్రీలు ఆ రోడ్డుపై ప్రయాణిస్తే తల్లి బిడ్డల ప్రాణానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొందని సొంత మండలానికి రోడ్డు వేయించుకోలేని అసమర్థ ఎమ్మెల్యేగా మేఘారెడ్డి మిగిలిపోయారని తీవ్రంగా విమర్శించారు.మండల ఇన్చార్జి బి. శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలకు సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కి నేడు పాలనలో అన్ని రంగాలలో వైఫల్యం చెందారని మండలంలో గ్రామాలకు వెళ్లే ఇంటర్నల్ రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని శంకర సముద్రం రిజర్వాయర్ నుండి మోటార్ల ద్వారా నీళ్లు రావడంలేదని మోటార్లు రిపేర్లు చేసి వెల్టూరు చెరువు నింపాలని అదేవిధంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి గుత్తేదారుగా పనిచేసిన బుద్ధారం నుండి పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ పనులు లైనింగ్ సమస్య నిర్వహణలో నిర్లక్ష్యం వలన ఎక్కడికక్కడ కెనాల్ తెగిపోవడం జరుగుతుందని సంబంధిత పనులపై ఎమ్మెల్యే మెగారెడ్డి వెంటనే స్పందించి పెద్దమందడి మండలంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో బిజెపి జిల్లా పార్టీ సహకారంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి పెద్దమందడి మండల ఇన్చార్జి బి శ్రీశైలం మండల స్థానిక ఎన్నికల మండల జిల్లా ప్రధాన కార్యదర్శిలు పెద్దిరాజు పి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కాపు శివారెడ్డి జిల్లా కార్యదర్శి కావలి తిరుపతయ్య మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి స్వాతి రెడ్డి బాబన్న బాలరాజు అశోక్ రాము మండల ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రెడ్డి యువ మోర్చా అధ్యక్షులు రుక్మారెడ్డి గిరిజన మోర్చా నాయకుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం:సబిరెడ్డి వెంకటరెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా బిజెపి శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడంలో భాగంగా గ్రామ నాయకులతో సమావేశం నిర్వహించిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసి రెండేళ్లు కావస్తున్నా కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలకు వెళ్లే దమ్ము ధైర్యం లేదని అమలుకు సాధ్యం కానీ 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని ఎన్నికల్లో గెలిచారని గద్దెనెక్కాక అమలులో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందారని తీవ్రంగా విమర్శించారు. ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాల్సిందేనని కమిటీల పేరుతో కాలయాపన చేసి మోసం చేస్తే బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీని బొంద పెడుతుందని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేకపోవడంతో రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోయి గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులకు జీతాలు ట్రాక్టర్లకు ఈఎంఐలు డీజీలు కు నిధులు లేక కార్యదర్శులు సతమతమవుతున్నారని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన గడువులోగా నోటిఫికేషన్ వస్తే బిజెపి శ్రేణుల అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉన్నాయని అందులో భాగంగానే చందాపూర్ గ్రామంలో వార్డు సభ్యులు సర్పంచి ఎంపీటీసీ పోటీకీ ఒక్కొక్క స్థానానికి రిజర్వేషన్ ప్రకారం స్త్రీలు పురుషులు కలిపి ఐదుగురు పేర్లు తీసుకోవడం జరిగిందని గ్రామ పార్టీ నాయకులు మోడీ గారి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ అన్ని సామాజిక వర్గ వర్గాల నాయకులను సమన్వయం చేసుకొని వార్డు సభ్యులు సర్పంచ్ లేదా ఎంపీటీసీ గెలిచే వరకు గ్రామాలు విడిచి బయటకు వెళ్ళొద్దని సూచించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలేమోని బాలరాజు ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ కార్యదర్శి సంపత్ గ్రామ నాయకులు రాఘవేందర్ రాజశేఖర్ రామకృష్ణ హరినాథ్ రెడ్డి ఎల్ల స్వామి బూత్ అధ్యక్షులు డాకేష్ సతీష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం వచ్చేంత వరకు రైతుల పోరాటం కొనసాగిస్తాం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామ శివారులో సోమవారం నిర్వాసిత రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధర్మరాజు గౌడ్ మాట్లాడుతూ, "న్యాయమైన పరిహారం అందే వరకు మా పోరాటం ఆగదు. రైతులందరం ఐక్యంగా నిలబడాలి" అని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ, అధికారులు భూసేకరణ చట్టాన్ని సక్రమంగా అమలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారికి తగిన పరిహారం అందడం లేదని విమర్శించారు. సంఘం ముఖ్య సలహాదారు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పోరాటంలో అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని సూచించారు. సమావేశంలో రైతు సంఘం మండల నాయకులు జోగు శంకర్, రైతులు బర్ల గోపాల్, పోతుల బుగ్గప్ప, నిడుగుర్తి నరసప్ప, లక్ష్మీపల్లి పెద్ద నరసప్ప, పొర్ల నరసప్ప, బోయ తమప్ప, పురుమామిడి సాయిలు, చిన్న కనకప్ప, నిడుగుర్తి అంజి, జి.భాస్కర్, నరసింహ గౌడ్, పెద్ద కనకప్ప, బోయ శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# 18 నెలలుగా అందని కోడి గుడ్ల బిల్లులు అయోమయంగా మధ్యాహ్న భోజన ఏజేన్సీ నిర్వహాకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మధ్యాహ్న భోజన ఏజేన్సి నిర్వహకుల బాధలు అంతా ఇంతా కాదు నెలలు నెలలు పెరుగుతున్నాయా తప్ప బిల్లుల విషయంలో సర్కార్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఏజేన్సీ నిర్వహకులు వాపోతున్నారు. ధన్వాడ మండలంలో మొత్తం 42 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. విద్యార్థులకు ఇబ్బందిగా ఉండరాచన్న ఉద్దేశ్యంతో ఏజేన్సీ నిర్వహకులు బిల్లులు రాకున్నప్పటికీ మెనో ప్రకారం విద్యార్థులకు కోడి గుడ్లను అందిస్తున్నారు. వారం కి మూడుసార్లు కోడి గుడ్లను అందించాలన్న నిబంధన ఉం డటంతో ఏజేన్సీ నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారు. అయితే కోడి గుడ్ల బిల్లులు రాకపోవడంతో కోడి గుడ్లకు బదులుగా అరటిపండ్లను అందిస్తున్నారు. ఇప్పటికి 18 నెలల కోడి గుడ్ల బిల్లులు రాలేదని ఏజేన్సీ నిర్వహకులు తెలిపారు. కోడిగుడ్లు బిల్లులు ఇవ్వాలంటు పలుమార్లు ఏజెన్సి నిర్వహకులు నిరసన కార్యక్రమాలు సైతం చెపట్టారు. నెలలు పెరుగుతునే ఉంది తప్ప ఇప్పటి వరకు కోడి గుడ్ల బిల్లులు రాకపోతే మా పరిస్థితి ఏమిటాని నిర్వహకులు వాపోతున్నరు.

## కళాశాల బాలికల వసతి గృహాన్ని త్వరగా పూర్తి చేయాలి

### - పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీఆదర్శ్ సురభి



**వనపర్తి, మేజర్ న్యూస్:** పీర్లగుట్ట వద్ద రూ. 1.25 కోట్ల యం.పి. లాడ్ నిధులతో నిర్మిస్తున్న కళాశాల బాలికల వసతి గృహ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట వద్ద నూతనంగా నిర్మిస్తున్న కళాశాల బాలికల వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ యం.పి లాడ్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న వసతి గృహ నిర్మాణం నవంబర్ చివరి వారం వరకు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిధులకు ఎలాంటి ఇబ్బందులు లేవని అందువల్ల త్వరగా పనులు పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు వరకు ప్రస్తుతం మంజూరు పొందిన ఈ వసతి గృహానికి భవిష్యత్తులో మరో అంతస్తు నిర్మించే విధంగా చూస్తామని తెలిపారు. మొత్తం 8 విశాలమైన గదులతో పాటు రెండు పక్కల మరుగుదొడ్లు నిర్మించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తులో కలిపి 120 మంది విద్యార్థులు వసతి ఉండే విధంగా నిర్మాణం చేస్తున్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ.డిఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, పంచాయతీరాజ్ డి.ఈ శ్రీనివాసులు, ఆర్.ఐ. మధు, మహిళా వసతి గృహ ప్రిన్సిపాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తర్నికల్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సత్కరించారు, అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు రుక్మాదిన్, మాజీ ఉపసర్పంచ్ గోరటి శ్రీనివాసులు , మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు తాళ్ల సురేష్ గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వర్గాల దేవయ్య, సీనియర్ నాయకులు గుండె నాయక్ , దండు మహేష్, పేర కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో వినాయక చవితి వేడుకను పురస్కరిం చుకుని సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రజల కు, అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావర ణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియం త్రణ మండలిఉచితంగా పంపిణీ చేస్తుందని తెలి పారు. పర్యావరణ సమతు ల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. ప్లాస్టర్6 ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయ నిక రంగులతో రూపొందిం చిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను, పి. భాస్కర్ రెడ్డి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైన్టిస్ట్ బోర్డు ఆఫీస్ హైదరా బాద్ వివిధ శాఖల అధి కారులు, ఉద్యోగులు తది తరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** క్రీడలు మానసిక శారీరక దారుఢ్యం పెంచే క్రీడ లు జీవితంలో భాగం కావాల ని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం మండల స్థాయి పాఠశాలల క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు, విద్యార్తుల శరీర ధృఢత్వానికి ఉపయోగపడే ఆటలను యువకులు విద్యా ర్థులు ఉప యోగించుకో వాలని అన్నా రు. అంతేకాకుండా క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. అందుకు గాను చదువుతో పాటుక్రీడల్లో రాణించాలని సూచించారు.క్రీడల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.మిని స్టేడియంలో తొందరలోనే సింథటిక్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డి,డి వై ఎస్ ఓ వెంకటేష్,ఎం ఈ ఓ బాలాజీ,యాదయ్య శెట్టి,క్రికెట్ కోచ్ లు అజీమ్,రమణ, రవి కుమార్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాగరాజ్ సరాఫ్ ,బండి వేణుగోపాల్,కోట్ల రవీందర్ రెడ్డి,చెన్నారెడ్డి,అశోక్ రెడ్డి,శ్రీనివాసులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బలమైన పోరాటంతోనే రైతుకు న్యాయం

### - మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్






**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, బహుళ జాతి కంపెనీలు, మధ్య దళారి వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్వహించడం నిర్వహించడం వల్లనే రైతులకు మేలు జరిగే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల ఎదురుగా జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ దిగుమతులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఏడాదిలోనే 107 శాతం విదేశీ దిగుమతులు పెరిగాయని, భవిష్యత్తులో పాలు, కూరగాయలు వంటి విదేశీ ఉత్పత్తులు పెరిగితే దేశంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాల సవరణతో విదేశీకంపిల కంపెనీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం దుర్మార్గమ న్నారు. అమెరికా ఒత్తిడితో దేశంలోని పత్తి కొనడం లేదని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు, మద్దతు ధర, రానందున గత పది ఏళ్లలో 4 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా అందించడంలో బిజెపి కాంగ్రెస్ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తు రైతు సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తొమ్మిది లక్షల టన్నుల యూరియా ఇస్తాని వాగ్దానం చేసి, కేవలం 5లక్షల టన్నులే ఇచ్చిందన్నారు. ప్రభుత్వం తక్కువ యూరియా ఉత్పత్తి చేయడంతో విదేశీ దిగు దిగుమతి పై ఆధార పడాల్సి వస్తుంది అన్నారు. నకిలీ విత్తనాలు, కల్తీ మందులు, ఫైనాన్స్ అప్పులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. పోరాటాల చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగం తమ హక్కుల కోసం ఉద్భవించడం తప్ప మరో దారి లేదన్నారు. రైతు ఉద్యమాలు బలోపేతం కావాలని, రైతు మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెట్టుగడ్డ నుండి పట్టణంలో భారీ రైతుర్యాలీ చేపట్టారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రముఖ న్యాయవాది దామోదర్ రావు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఏఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం కృష్ణ, ప్రభాకర్, నాయకులు హనుమేష్ రాము, రామచందర్ వెంకటేష్ రైతు సంఘం,కార్మిక సంఘం, విద్యార్థి, యువజన సంఘాల నేతలు సాంబశివుడు, కాశీనాథ్, యాదగిరి, రాజన్న, కొండారెడ్డి, మన్యం, రామకృష్ణ, అరుణ్ కుమార్, బాలు , నరసింహ, సీతారాం, మధు, శివ కుమార్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మహి ళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ -జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో బాల్య వివాహా లకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, ట్రైనింగ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ లతో కలిసి విడుదల చేశారు. బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివి ద్దాం అనే నినాదంతో బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ, లింగ సమానత్వం, బాల్య వివా హాల నిర్మూలనకు బాధ్యతా యుతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు శ్రీలత, కరిష్మ, సాయి, నర్సింహులు, అనిత, నరసింహ, లక్ష్మికాంత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
**నాగర్‌కర్నూల్ జిల్లా :** బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**